నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
బుధవారం
17 జులై 2024
పేజీలు 8
ప్రకాశం
బాపట్ల

# అవినీతి నిరూపిస్తే దేనికైనా సిద్ధం

## ఒంగోలులో భూ కబ్జాలపై కూటమి ప్రభుత్వం విచారణ వేయండి

## నాపై వ్యక్తిగత విమర్శలు, కార్యకర్తలపై దాడులు చేస్తే ఊరుకోను

## మీడియాతో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నాపై చేసిన అవినీతి ఆరోపణలు నిరూపిస్తే దేనికైనా నేను సిద్ధంగా ఉన్నానని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సవాల్ విసిరారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ తనపై చేసిన ఆరోపణలు, విమర్శలపై మంగళవారం నగరంలోని బాలినేని ఘాటుగా స్పందించారు. నాపై వ్యక్తిగత ఆరోపణలు, విమర్శలు చేయడం సరికాదన్నారు. నా ఇన్నేళ్ళ రాజకీయ జీవితంతో ఎవ్వరిని ఇబ్బంది పెట్టిన దాఖలాలు లేవన్నారు. నేను, నా కొడుకు ఒంగోలులో భూ దందాలు చేశామని చెబుతున్న వారే ఇప్పుడు అధికారంలో ఉన్నారు. వాటిపై విచారణ చేపట్టి నిగ్గు తేల్చాలని సూచించారు. అధికారం ఉంది కదా అని ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదన్నారు. ప్రజల కోసమే రాజకీయాలు చేశాను, భవిష్యత్తులో కూడా ప్రజల కోసమే చేస్తానని పేర్కొన్నారు. మొదటి నుండి మా కుటుంబం ఆర్ధికంగా స్థిరపడి ఉన్నందన్న సంగతి ప్రజలకు తెలుసు అన్నారు. నాపై వ్యక్తిగత ఆరోపణలు, విమర్శలు చేసే ముందు మీరెంటో ముందు చూసుకొని మాట్లాడాలని బాలినేని హితవు పలికారు. రాజకీయాలకు స్వస్తి పలకాలని నిర్ణయించుకున్నాను, కాని మీరు మా పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడులు, దౌర్జన్యాలు చేస్తూ ఉంటే చూస్తూ ఉండలేనన్నారు. అందుకోసమే తాను మళ్లీ రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు. మా జోలికొస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని బాలినేని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వైసిపి నేతలు ఉన్నారు.

# తాగునీటి కోసం సాగర్ జలాలు మళ్లించాలి

## పనులు చేయకుండానే వైకాపా నేతలు బిల్లులు కోసం అడ్డదారులు

## దర్శి అభివృద్ధికి కలెక్టర్‌ను కోరిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, లలిత్ సాగర్



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి పట్టణంతో పాటు నియోజకవర్గంలోని గ్రామాలకు అవసరమైన తాగు నీరు అందించేందుకు సాగర్ జలాలు మళ్లించాలని, నీటి ఎద్దడి అధికంగా ఉందని సమస్యను పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాను నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా క్యాంపు కార్యాలయంలో మంగళవారం డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లు భేటీ అయ్యారు. దర్శి నియోజకవర్గంలోని సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సారధ్యంలో కూటమి ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం తీసుకుంటున్న విప్లవాత్మకమైన నిర్ణయాలు పథకాలు ప్రజలు దరిచేర్చే విధంగా అధికారుల నుంచి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. దర్శి నియోజకవర్గంలో కొందరు అధికారుల పనితీరు వైసీపీ ప్రభుత్వంలో ఎలాంటి పనులు చేయకుండా బిల్లులు కోసం వైసీపీ నేతలు అడ్డదారుల్లో చేస్తున్న ప్రయత్నాలు ఎన్నికల్లో వైసీపీ నేతలు దాడులు కేసులపై కూడా కలెక్టర్‌తో సుదీర్ఘంగా చర్చించారు. దర్శి అభివృద్ధి కోసం సంపూర్ణంగా సహకరించాలని కలెక్టర్‌ని కోరారు. దర్శి పట్టణంతో పాటు నియోజకవర్గంలోని గ్రామాలకు అవసరమైన తాగునీరు అందించేందుకు సాగర్ జలాలను మళ్లించాలని కోరారు. నీటి ఎద్దడి అధికంగా ఉందని దీనివల్ల కలుషిత నీరు ప్రజలు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. పారిశుద్ధ్యం మెరుగుపరచి దర్శి పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పన వంటి వివిధ అంశాలపై చర్చించారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌ల నియామకం, రేషన్ డీలర్లు నియామకం, ఖాళీగా ఉన్న రెవెన్యూ, మండల పరిషత్, ప్రభుత్వ వైద్యశాలల్లో పోస్టుల భర్తీలు వీఆర్వోలు నియామకాలపై సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కి అందజేశారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు.


# సాగు, తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలి

## ఇరిగేషన్ కెనాల్స్, చెరువుల ఆధునీకరణ పనులు సత్వరమే పూర్తి చేయాలి

## కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో చేపట్టిన ఇరిగేషన్ కెనాల్స్, చెరువుల ఆధునీకరణ, మరమ్మతు పనులు సత్వరం పూర్తిచేసి సాగు నీటికి, తాగునీటికి ఇబ్బందు లు లేకుండా చర్యలు తీసుకోవాలను జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమై మేజర్, మీడియం, మైనర్ ప్రాజెక్ట్స్‌లో ఉన్న నీటి లభ్యత, ఇరిగేషన్ కెనాల్స్, చెరువుల ఆధునీకరణ, మరమ్మతు పనులు, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన ఇరిగేషన్ కెనాల్స్, చెరువుల ఆధునీకరణ, మరమ్మతు పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తిచేసి సాగునీటికి, త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ప్రాజెక్ట్స్, ట్యాంక్స్, కెనాల్స్ వారిగా నీటి లభ్యత, నీటి సరఫరా, చేపట్టిన పనుల పనుల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్.ఈ మురళీకృష్ణ, ప్రాజెక్ట్స్ ఎస్.ఈ అబుత్‌అలీం, ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ తదితరులు పాల్గొన్నారు.



8 లో...

## 'అన్నా' క్యాంటీన్లకు విరాళాల వెల్లువ

స్వచ్ఛందంగా ముందుకొస్తున్న దాతలు - ఎమ్మెల్యే దామచర్లకు విరాళాలు అందజేత



8 లో...

## ఎస్సీ, ఎస్టీ సామాజిక అభివృద్ధికి బ్యాంకు రుణాలు మంజూరు చేయండి: వేగేశన నరేంద్రవర్మ

## గ్యాస్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని గొగన డిమాండ్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం సూర్య లంక రోడ్డులో గల శ్రీ షణ్ముఖ గ్యాస్ ఏజెన్సీ బాపట్ల. ఇండియన్ గ్యాస్ ఈకేవైసీ కోసం ఖాతాదారులకు నిర్దిష్ట సమయం కేటాయించి వినియోగదారులను అవస్థలకు గురి చేస్తున్నారని పనులు మానుకొని దూర ప్రాంతాల నుండి వచ్చే వారికి క్యూలో ఉంచి ఈ కేవైసీ ప్రక్రియ పూర్తి చేస్తున్న క్రమంలో ఇంటర్నెట్ పనిచేయడం లేదని తిరిగి మల్లా రేపు రావాలని ఆదేశిస్తున్నారని జిల్లా కలెక్టర్ దీనిపై చర్యలు తీసుకోవాలని ఆదిశేషు డిమాండ్ చేశారు. ఈ కేవైసీ ప్రక్రియ ఉదయం 9 నుండి 12 వరకు తిరిగి మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు నిర్వహించాలని పత్రికా ముఖంగా జిల్లా కలెక్టర్ ను కోరారు ఆదిశేషు.

## పలు కార్యక్రమాల్లో బాపట్ల ఎమ్మెల్యే



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం సూర్య లంక రోడ్డు ఏజీ కాలేజ్ యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ ఎదురు ఉన్న అన్నా క్యాంటీన్ భవనాన్ని పరిశీలించి తగిన మరమ్మత్తులు త్వరగా చేయాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశించిన బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం కమిషనర్ నిర్మల్ కుమార్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,కావూరి శ్రీనివా సరెడ్డి, తెలుగుదేశం, జనసేన,బీజేపీ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు. జి బి సి రోడ్డు బాపట్ల అప్పికట్ల మధ్య ఉన్న మూర్తి రక్షణ నగర్ శివారులో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ని సందర్శించారు. పట్టణం లో నెలకొన్న మంచినీటి కొరతను అధికమించడానికి కాలవ నుండి విడుదలైన నీటిని పంపింగ్ చేయడానికి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ పొడిగింపు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల, జూలై-16 రాష్ట్ర ప్రభు త్వం వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ పథకాన్ని 2024-25 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ తేది: 12.07.2024న జి.ఓ. ఎం. ఎస్. నెం : 82ను జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ, డైరెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారని ఈ మేరకు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు ఏదైన అనుకోని అనారోగ్యం సంభవించిన ప్రతిసారి రూ.2 లక్షల వరకు విడుదల చేసే వైద్య సేవ లు అందుతాయని, ఇలా సంవత్సర కాలంలో ఎన్ని సార్లైనా పరిమితులు లేకుండా ఈ సదుపాయాన్ని అంది స్తారని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ తరహాలో వైద్య సేవలు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు పొందవచ్చన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ద్వారా పొందే వైద్యసేవలు విషయంలో ఎలాంటి ఆదాయ పరిమితులు లేవని, అదే విధంగా నిర్దేశిత చికిత్సలకు సంబంధించి ఉచిత ఓ.పి. సేవలు పొందవ చ్చని ఆయన వివరించారు. అక్రిడిటేషన్ పొందిన జర్నలి స్టులందరు ఈ సదుపాయాన్ని వినియోగించుకో వాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. W W W.cfms. ap.gov.in వెబ్సై ట్ ద్వారా ఈ క్రింది తెలిపిన పద్దుకు రూ.1250/- చెల్లిం చి తేది: 31.03.2025 వరకు లబ్దిపొంద వలసినదిగా కోరా రు.

Head of Account: 8342-00-120-01-03-001-001
DDO Code: 75010802001

ప్రీమియం చెల్లించిన జర్నలిస్టులు జత చేయవలసిన కాపీలు : (1). ఒరిజినల్ చలానా, (2). అక్రిడిటేషన్ జెరా క్స్, (3). హెల్త్ స్కీమ్ దరఖాస్తు, (4). కుటుంబ సభ్యుల ఫోటోలు, (5).ఆధార్ కార్డుల కాపీలను జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి వారి కార్యాలయం, సమాచార పౌర సంబంధాల శాఖ, బాపట్ల వారి కార్యాలయంలో పనివేళల్లో అందించాలని తెలిపారు.అక్రిడిటేషన్ పొందిన జర్నలిస్టులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకో వాలని కోరారు.

# ఆగస్టు 15 నుండి అన్న క్యాంటీన్‌లు ప్రారంభం

- పేదవాడికి ఆకలి తీర్చడమే నిజమైన సేవ
- ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్ర ప్రయోజనాల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి ని నేనెప్పుడూ చూడలేదు: బాపట్ల ఎమ్మెల్యే వేగేశన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో 183 అన్న క్యాంటీన్లు ఆగస్టు 15 వ తేదీన పేదవారి ఆకలి తీర్చడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తున్నారని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. బాపట్ల నియోజ కవర్గం లో మరొక అన్నా క్యాంటీన్ అందుబా టులోకి రానున్నదని ఎమ్మెల్యే తెలిపారు. వైసీపీ పాలనలో అన్నా క్యాంటీన్లు మూతబడిన విషయం అందరికీ తెలిసిందే, అయితే బాపట్ల అన్నా క్యాంటీన్లో కరెంటు సామాన్లు నాపరాయి బండలు, అన్న క్యాం టీన్ లో అసాంఘిక కార్యక్రమాలు మద్యం సేవిం చడం అటువంటి కార్యక్రమాలు చేసి, అన్న క్యాంటీన్ ని పాడుచేసిన వ్యక్తులపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని నరేంద్ర వర్మ అన్నారు. ఈ కార్యక్రమ ంలో మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్, తదితర శాఖ అధికారులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకుడుపై హత్యాయత్నానికి వైసీపీ వ్యూహరచన

### సాయిబాబా ఫిర్యాదు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వేమూరు నియోజ కవర్గంలో క్రియాశీలక రాజకీయాలలో తెలుగు దేశం పార్టీ తరపున చురుకైన పాత్ర పోషిస్తున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా పై హత్యాయత్నానికి వైసీపీ నాయకులు వరికూటి అశోకబాబు, అతని అను చరులు వ్యూహ రచన జరుపుతున్నట్లు సాయి బాబా ఆరోపించారు.మంగళవారం స్థానిక తెలు గుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రికా విలేకరుల సమావే శంలో సాయిబాబా మాట్లాడుతూ వేమూరు నియోజ కవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో చురుకైన పాత్ర పోషిస్తూ,పార్టీ గెలుపుకు కృషి చేయటాన్ని,5 సంవత్సరాలుగా జగన్ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను పత్రికల ద్వారా ఎండగడుతూ,ప్రజా సమస్యల పరిష్కారంలో మెరుగ నాగార్జున వ్యవహరించిన నిర్లక్ష్యం పట్ల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో "పోరుబాట" కార్యక్రమాన్ని నిర్వహించి,ప్రజలను చైతన్య పరచటాన్ని జీర్ణించుకోలేని వైసీపీ నాయకులు తన అడ్డు తొలగించుకోవాలని,వేమూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థిగా పోటీ చేసిన వరికూటి అశోకబాబు,అతని సోదరుడు వరికూటి అమృతపాణి,అతని అనుచరులతో ఇటీవల చీరాల లో వ్యూహం రచించినట్లు సమాచారం తనకు తెలిసిందని సాయిబాబా తెలిపారు. ఈ హత్యాయత్న పథక సమాచారం తెలుసుకున్న సాయిబాబా గత బుధవారం బాపట్ల జిల్లా పోలీస్ అధికారిని కలసి ఫిర్యాదు చేసినట్లు,తనపై జరిగే ఎటువంటి హానికైనా వైసీపీ నాయకులైన వరికూటి అశోకబాబు,వరికూటి అమృతపాణి,వాళ్ళ అనుచరులతో పాటు గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన మేరుగ నాగార్జున లే బాధ్యత వహించవలసి ఉంటుందని సాయిబాబా అన్నారు.ఈ మేరకు విచారణ జరిపించి తగు చర్యలు తీసుకుంటానని బాపట్ల జిల్లా పోలీసు అధికారి హామీ ఇచ్చినట్టు ఆయన తెలిపారు.వైసిపి నాయకులు బెదిరించి,భయపెట్టే ప్రయత్నాల వలన ఎటువంటి ఉపయోగం ఉండదని, తెలుగుదేశం పార్టీలో తన క్రియాశీలక పాత్రలో ఏమాత్రంమార్పు ఉండదని,తగ్గేదే లేదని సాయిబాబా పేర్కొన్నారు.

## హెల్మెట్ వాడకంపై అవగాహన



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: వాహనదారులు ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా తలకు హెల్మెట్ వినియోగించాలని వెలిగండ్ల ఎస్ఐ యం.శివ అన్నారు. మంగళవారం వెలిగండ్లలో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన మోటార్ సైకిల్ వాహనదారులు హెల్మెట్ ధరించడం పై అవగాహన కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి అంటూ అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు హెల్మెట్ లేకపోవడంతో మరణాలు ఎక్కువగా జరుగుతు న్నాయని మరణాలు తగ్గించుట కొరకు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ, పారా లీగల్ వాలంటీర్లు అన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు జి.అచ్చిరెడ్డి, ఎస్.శ్రీనివాసులు, పారా లీగల్ వాలంటీర్లు జి.ఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ చైర్మన్ గంధం శ్యామల్ గెర్షోమ్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## సైన్యంలో సేవలు అందించిన సైనికుని సతీ వియోగం బాధాకరం: తాండ్ర



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా నందిరాజుతోట గ్రామానికి చెందిన మాజీ సైనికుడు చలికొండ వెంకట కృష్ణారావు సతీమణి అనారోగ్యం కారణంగా అకాల మరణం చెందగా బాపట్ల లోని మాజీ సైనికులతో కలిసి నివాళులు అర్పించి, మాజీ సైనికుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపిటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు. సైన్యంలో సేవలు అందించిన తరువాత సాఫీగా సాగవలసిన శేషజీవితంలో మాజీ సైనికునికి ఇలా సతీ వియోగం కలగటం చాలా బాధాకరం అని ఎంపిటీసీ తాండ్ర సోకతప్త హృదయంతో వెల్లడించారు. మాజీ సైనికునికి అన్ని వేళలా అసోసియేషన్ అండగా ఉంటుంది అని తెలియ జేశారు. నివాళులు అర్పించిన వారిలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, కోశాధికారి పువ్వాడ యల్లమంద, ముఖ్య సలహాదారులు షేక్ అల్లావుద్దీన్, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, ఎస్సిబి ముజఫర్, ఎస్సిబి శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, పసుపులేటి ప్రసాద్, పి రాధా కృష్ణ మూర్తి, అబ్దుల్ రజాక్, షేక్ కరీముల్ల, మర్రి వీరాస్వామి, డి వెంకటేశ్వర్లు, రుక్మదర రావు, బక్కా రామకృష్ణ రెడ్డి, బసివి రెడ్డి, కే ఆంజనేయులు, బొలగాని శ్రీనివాసరావు, రాంప్రసాద్ రెడ్డి, పూడ నాగరాజు, లుక్క మదన్ మోహన్ రావు, మేకా ఏడుకొండల రావు, పీత సారథి మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను కలసిన బీజేపీ నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గత నెల 29న పట్టణంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్‌ని కలిసి వినతి పత్రం కలెక్టర్ ఆఫీస్ నందు యువడం జరిగింది. దానికి కలెక్టర్ స్పందించి సబ్ కలెక్టర్‌కి పంపిన లెటర్ గిద్దలూరు గిద్దలూరు తహసీల్దార్‌కి లెటర్ వచ్చిన విషయం తెలుసుకొని త్వరగా ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, పట్టణ ఉపాధ్యక్షులు మునగనూరి రామకృష్ణ, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, డివిజన్ రిపోర్టర్ సురే కృష్ణారావు, జర్నలిస్టులు రసూల్, మోత్కూరి నెమలిగుండం, ఖాజా, రమేష్ పాత్రికేయులు పాల్గొనడం జరిగింది.

## ప్రకాశం జిల్లా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ వర్కర్స్ కమిటీ ఎన్నిక



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్కే రఫీ, ఆంధ్రప్రదేశ్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి షేక్ మీర్జా బాబు ఆదేశానుసారం ప్రకాశం జిల్లా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ వర్కర్స్ కమిటీని రాష్ట్ర వర్కర్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి రఫీ అహ్మద్ తన కార్యాలయంలో ఒంగోలు టౌన్, జిల్లా నుంచి వచ్చిన 30 మంది పురప్రముఖులలో ఎన్నిక ద్వారా ఈ కమిటీని ఎన్నుకోవడం జరిగినది. ఈ జిల్లా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ వర్కర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఖాదర్ వలిని వచ్చిన వారు అందరూ ప్రెసిడెంట్‌గా ఎన్నుకోవడం జరిగినది. తరువాత ప్రధాన కార్యదర్శిగా ఎస్కే అక్బర్ బాషాని ఎన్నుకోవడం జరిగినది. వారితోపాటు మిగిలిన పది మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగినది. వీరితో పాటు 12 మంది సభ్యులుగా మెంబర్షిప్ ఇవ్వడం జరిగినది. ఈ నూతన కమిటీగా ఏర్పాటు అయిన సభ్యులందరినీ ఎండి రఫీ అహ్మద్ అభినందించడం జరిగినది. మన ముస్లింలలో చాలామంది చేతి పనులతో చేయి కదిలితే గాని డొక్క కదని స్థితిలో ఉన్న రోడ్డు పక్కన బిజినెస్లు మరమ్మత్తులు చేసుకుంటూ బ్రతుకుతున్న సగటు ముస్లిం సమాజాన్ని మీరు అండగా ఉండాలని వారికి ప్రభుత్వ పరంగా వచ్చే ఏ పథకాలు అయినా అందే విధంగా సంబంధిత ప్రభుత్వ అధికారులతో మాట్లాడి వారి హక్కులను అందించే విధంగా మీరు మీ కార్యవర్గం పనిచేయాలని సూచించారు. గత 9 సంవత్సరాల నుంచి ఈ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గంలో వివిధ వివిధ పదవులతో ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ కమిటీలో వివిధ సేవలు అందిస్తున్న నేను గత ఫిబ్రవరి 25వ తారీఖున రాష్ట్ర అధ్యక్షులు, కార్యదర్శిలు రఫీ, మీర్జా బాబు, ఇతర కార్యవర్గ సభ్యులు నన్ను ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర వర్కర్స్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించారు.



# సత్తా చాటిన కాజీ పురం ఎడ్లు

తర్లుపాడు,మేజర్‌న్యూస్:మండలంలోని తుమ్మల చెరువు గ్రామంలో వెలసి యున్న హజరత్ ఖాసీం స్వాముల మొహరం పండుగ సందర్భంగా గ్రామస్తులు నిర్వహించిన రెండవ పాల పండ్ల విభాగం బండలాగుడు ఎడ్ల పోటీలను మార్కాపురం నియోజకవర్గం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి కుమారుడు విఘ్నేశ్వరరెడ్డి ప్రారంభించారు. ఈపోటీలో ప్రకాశంజిల్లా, బిపేట మండలం, కాజీ పురం గ్రామానికి చెందిన వేగినాటి ఓ సూరారెడ్డి ఎడ్లు 3500 అడుగులు లాగి 2500 రూపాయలు మొదటి బహుమతి ని పొందారు. తెలంగాణ రాష్ట్రం, గద్వాల జిల్లా, కంచుపాడు గ్రామానికి చెందిన వడ్డేమాను ఆంజనేయరెడ్డికి చెందిన ఎడ్లు 3,250 అడుగులు దూరాన్ని లాగి రెండవ స్థానంలో నిలిచి రూ.20000లు సాధించారు. ప్రకాశం జిల్లా, కొమరోలు మండలం, అక్కపల్లి గ్రామానికి చెందిన కామూరి రమణారెడ్డి ఎడ్లు 2,975 అడుగులాగి మూడో స్థానంలో నిలిచి పదిహేను వేల రూపాయలను సొంతం చేసుకున్నాడు. నంద్యాల జిల్లా గుడిపాడు గ్రామానికి చెందిన జిల్లెల్ల ఆంజనేయులు, చిన్న కొండారెడ్డిఎడ్లు 2921 అడుగు దూరాన్ని లాగే నాలుగో స్థానంలో పదివేల రూపాయలు బహుమతి పొందాయి. ప్రకాశం జిల్లా, అద్దంకికి చెందిన చిలుకూరి నాగేశ్వరావు ఎడ్లు 27 84 అడుగులు లాగి 5వ స్థానంలో నిలిచి 5000 రూపాయల బహుమ తిని పొందారు.

సూరెపల్లి గ్రామానికి చెందిన బి వెంకటరెడ్డి ఎడ్లు ,వంగపాడు గ్రామానికి చెందిన కత్తి రాజు ఎడ్లు, అచ్చంపేట గ్రామానికి చెందిన మామిళ్ల శ్రీనివాసరెడ్డి ఎడ్లు, కుక్కల వారి పాలెం గ్రామానికి చెందిన జ్ఞానేశ్వర్ రెడ్డిలఎడ్లు 2750 అడుగుల దూరాన్ని లాగి ఒక్కొక్కరు మూడు వేల రూపాయలు నగదు బహుమతి పొందారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు, గ్రామ పెద్దలు రావి వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ, మాజీ జడ్పిటిసి రావి భాషాపతి రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు, కందుల రోహిత్ రెడ్డిలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడి, ఆదాయం: డిపిఎం సుభాషిణి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఎరువులు, పురుగుమందులు, తెగుళ్ల మందులు వాడకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన పంటలను పండించటం వలన అధిక ఆదాయంతో పాటు అధిక దిగుబడి పొందవచ్చునని, ఆరోగ్యవంతంగా ఉండవచ్చని, భూమి సారవంతంగా ఉంటుందని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సుభాషిణి అన్నారు. ముండ్లమూరులోని ఐసిఆర్‌పి ఇంటి వద్ద మండలంలో పనిచేస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో బయోచార్ పద్ధతిని డెమో చేసి చూపించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం ఐసిఆర్‌పిలతో సమావేశం జరిగింది. సమావేశంలో సుభాషిణి మాట్లాడుతూ బయోచార్ తయారు విధానాన్ని వివరించారు. బయోచార్ తయారు చేయడానికి కావలసిన పదార్థాలు 25 కేజీలు కర్రల బొగ్గు,25 కేజీలు ఘన జీవామృతం, 10 కేజీలు గడ్డి,పచ్చి ఆకులు, 2 కేజీలు పుట్టమట్టి, 2 కేజీలు బెల్లం తో కలిపిన నీళ్లు, 2 కేజీలు చేప బెల్లం ద్రావణం సమకూర్చుకొని అన్ని బాగా కలిపి 20 రోజులు వరకు కుప్పగా కప్పి ఉంచి దీనిని భూమిలో ఆఖరు దుక్కిలో ఒక ఎకరాకు టన్ను వరకు వేసుకోవాలన్నారు. బయోచార్ దుక్కిలో వేయడం వలన భూమిలోని మొక్కలకు కావాల్సిన పోషకాలు నిల్వ ఉంచు కొని భూమికి అందిస్తూ ఇంకా ఎక్కువ పోషకాలను తయారు చేసుకొని 3 నుంచి 4 సంవత్సరాలు వరకు మొక్కకు అధిక పోషకాలు అందిస్తుంది. దీని వలన రైతులకు 15 నుండి 20 శాతం అధిక దిగుబడులు సాధించవచ్చునని, ఈ విధానాలను రైతులందరికీ తెలియజేసి విస్తరింపజేయాలని భూసారాన్ని పెంచే విధానంలో ఇది ఎంతగానో కృషి చేస్తుందని వివరంగా తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయ విధానం అమలులో ఉన్న గ్రామాల్లోని ఐసిఆర్‌పిల రికార్డులను పరిశీలించారు. వాటిలో ఉన్న తప్పులను క్లుప్తంగా వివరించి రికార్డులు సక్రమంగా రాసి పూర్తి చేయాలని డిపిఎం సుభాషిణి ఐ సి ఆర్ పిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏడి. ఝాన్సీ రాణి, మాస్టర్ ట్రైనర్ ప్రభాకర్, యల్‌వన్ నరసింహులు, యల్‌టులు ఎం.కోటయ్య, డి.యోగేశ్వరమ్మ, ఎం.వేణుగోపాల్, ఐసీఆర్పి లు రైతులు హాజరయ్యారు.

# వైభవంగా వెంకటేశ్వరస్వామి కల్యాణ వార్షికోత్సవం







**ప్రత్యేక పూజలు నిర్వహించిన గొట్టిపాటి లక్ష్మి దంపతులు**

ముండ్లమూరు,మేజర్‌న్యూస్:పెద్దఉళ్ళగల్లులోని శ్రీలక్ష్మి పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి 17వ కల్యాణ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పొంగలు పెట్టి నైవేద్యం సమర్పించుకున్నారు. స్వామి వార్లకు దంపతులు పీటలపై కూర్చొని కల్యాణం నిర్వహించారు. వేద పండితులు నరసింహాచార్యులు కల్యాణ క్రతువును నిర్వహించారు. దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మి, లలిత్ సాగర్ దంపతులకు ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. లక్ష్మి, లలిత్‌సాగర్ దంపతులను ఘనంగా సన్మానించారు. నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు.

## డింపుల్‌ను అభినందించిన ఎమ్మెల్యే కందుల, ఇమ్మడి

పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక వీరిశెట్టి జూనియర్ కాలేజీ విద్యార్థిని మద్దుల డింపుల్ కు ఐఐటి (జేఇఇ అడ్వాన్స్) ఢిల్లీలో కంప్యూటర్ బ్రాంచ్ లో సీటు వచ్చిన సందర్భంగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి, జనసేన పార్టీ ఇంచార్జి ఇమ్మడి కాశీనాధ్‌లు అభినధించారు. కార్యక్రమంలో బిట్స్ అధినేతలు బెల్లంకొండ విజయలక్ష్మి, బెల్లంకొండ శ్రీనివాసరావు, జనసేన నాయకులు సోమరౌతు ధర్మారావు, కల్లూరి రవికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## భూ యజమానులు పంట సాగు హక్కుపత్రాలపై అవగాహన

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పంటసాగు హక్కు దారు పత్రాలపై మంగళవారం మండల పరిధిలోని కే బిట్రగుంట మరియు వావిలేటిపాడు గ్రామాలలో అవగాహన సదస్సు కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ అధికారి డి.యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింగరాయకొండ వ్యవసాయ సహాయ సంచాలకులు ఈ.నిర్మల కుమారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు సిసిఆర్సి కార్డుల గురించి పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. కౌలు రైతులకు కూడా ప్రభుత్వం అందించే సబ్సిడీ ఫలాలు మొదలైన పథకాలు అందించడమేనని సిసిఆర్సి కార్డులు ముఖ్య ఉద్దేశమని ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. గ్రామ ప్రాదేశిక సభ్యులు అడగ సుజాత మండల వ్యవసాయ శాఖ అధికారి యుగంధర్ రెడ్డి, గ్రామ రెవిన్యూ అధికారి, భూ యజమానులు రైతులు పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### - మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి, మేజర్‌న్యూస్: వైద్య సిబ్బంది సమయపాలన పాటించి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. మంగళవారం కనిగిరి ఏరియా ప్రభుత్వ వైద్యశాలను మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తనిఖీ చేశారు. ప్రభుత్వ వైద్యశాలలో వైద్యం తీసుకుంటున్న రోగులకు నెల రోజులు నుండి మాకు అందించాల్సిన ఆహారం ఉదయం టిఫిన్, భోజనం పెట్టడం లేదని రోగులు సమస్యను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. కాంట్రాక్టర్ పేదలకు అందించాల్సిన ఆహారం అందించడం లేదని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ప్రకాశం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వైద్యశాలలోని మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. వైద్యశాలలో కంప్లైంట్ బాక్స్ ఎందుకు లేదని వైద్య అధికారులను ప్రశ్నించగా ఎటువంటి సమాధానం వారి నుండి రాలేదు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ వెంకటసుబ్బయ్య, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులతో సమావేశం



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని సోమేపల్లి రైతు సేవా కేంద్రం యందు సీజన్ మొదలైన వేళ రైతు సోదరులకు కౌలు కార్డు గురించి గ్రామ సభను నిర్వహించారు. ఈ గ్రామ సభలో మండల వ్యవసాయ అధికారి కె.నీరజ మాట్లాడుతూ పంట సాగు హక్కు చట్టం 2019 ప్రకారం కౌలు వేసుకునే ప్రతి రైతు సోదరులకు 11 నెలల కాల పరిమితితో కౌలు కార్డు (సిసిఆర్‌సి)ను ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఈ అవకాశాన్ని కౌలు రైతు తప్పనిసరిగా సరిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కౌలు కార్డును పొందిన తరవాత కౌలు వేసుకునే వ్యక్తికి అన్నదాత సుఖీభవ, పంట భీమా, పంట నష్టం పరిహారం వంటి వ్యవసాయ శాఖ నుండి వచ్చే ప్రతి పథకానికి కౌలు రైతులు కూడా అర్హులు అవుతారని తెలియపరి చారు. గ్రామ రెవెన్యూ అధికారి అయినా బి.దేవకరుణమ్మ మాట్లాడుతూ కౌలు రైతు కార్డుకి (సిసిఆర్‌సి)కావాల్సిన భూ యజమాని నుండి అంగీకారం పత్రం, భూ యజమాని ఆధార్ కార్డు, కౌలు రైతు ఆధార్ కార్డు, 2 పాస్‌ఫోటోలను తీసుకురావాలని తెలియజేశారు. ఈ సభకు గ్రామ సర్పంచ్ గుమ్మ అంకమ్మ, గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్ గోపి క్రిష్ణ, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## పోలేరమ్మతల్లిని కూరగాయలతో శాకాంబరి అలంకరణ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో పోలేరమ్మ దేవస్థానంలో మంగళవారం ఆషాడ మాసం సందర్భంగా పాడి పంటలు సుభిక్షం కోసం అమ్మవారికి కూరగాయలతో శాకంబరీ అలంకరణ చేయడం జరిగిందని ఆలయ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో ఆర్.శివశంకర్‌రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.

## రైతులకు సిసిఆర్‌సి కార్డ్‌లపై అవగాహన

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని నల్లగుంట్ల, వైజచెర్లోపల్లి గ్రామాలలో వ్యవసాయ, రెవిన్యూ శాఖ వారు సిసిఆర్‌సి కార్డ్‌లపై రైతులకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా పథకాలు లబ్ది పొందాలంటే కౌలు రైతులు తప్పనిసరిగా విఆర్వో వద్ద సిసిఆర్‌సి కార్డు పొందాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో విఆర్వో ఆనందరావు, విహెచ్ఎ మల్లునాయక్, వియస్ఎ షేడ్రాక్ బాబు, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

**పోయినది**

కోటంరాజు ప్రసన్న సరస్వతి W/o కోటంరాజు శివ శంకర ప్రసాద్ శిఖరంవారి స్ట్రీట్, 26వ వార్డ్, బాపట్ల, నాకు సంబంధించిన డాక్యుమెంట్ 777/2005 ది 5-7-2024 రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కి వెళ్లే దారి మధ్యలో పోయినది. కావున ఎవరికైనా దొరికిన యెడల పట్టణ పోలీస్ స్టేషన్ వారికి గాని ఈ క్రింది నెంబర్ 9391219626కి గాని తెలియజేయగలరు.

# ప్రజలు పోలీస్ యంత్రాంగం అందించిన సహకారం మరువలేను

## ఎస్పీ వకుల్ జిందాల్

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాకు మొట్టమొదటి ఎస్పీ గా బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాల 4 నెలల పాటు జిల్లా ప్రజలకు ఉత్తమ పోలీస్ సేవలు అందించి ప్రజలచే మన్ననలు పొంది సాధారణ బదిలిలో భాగంగా విజయనగరం జిల్లాకు ఎస్పీ గా వెళ్తున్న వకుల్ జిందాల్ కి పోలీసు అధికారులు జూలై 16న మంగళ వారం పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో వర్షాన్ని సైతం లెక్క చెయ్యకుండా ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పెరేడ్ నిర్వహించారు.ముందుగా ఎస్పీ పెరేడ్ కమాండర్ గా వ్యవహరించిన మౌలుద్దీన్ నుండి గౌరవవందనం స్వీకరించి, ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో పెరేడ్ పరిశీలన చేసినారు. అనంతరం ప్లటూన్ ల వారీగా సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించినారు. తదుపరి పోలీస్ అదికారులు ఎస్పీ ని పూలమాల లు/గజామాలలతో, దుశ్శాలవాలతో ఘనంగా సత్కరిం చారు. సత్కార కార్యక్రమం ముగిసిన అనంతరం సిబ్బంది నుండి ఆత్మీయ వీడ్కోలు తీసుకున్నారు. అనంతరం పోలీస్ అదికారులు ఎస్పీ ని తమ భుజాలపై





ఎత్తుకొని పోలీసు కవాతు వాహనంలో ఎక్కించి పెరేడ్ గ్రౌండ్ నుండి పోలీసులు వాహనాన్ని జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ కలిసి పులతో అలంకరించిన తాళ్లతో లాగి క్యాంపు ఆఫీస్ వరకు తీసుకొని వెళ్ళి, ఎస్పీ ని మరల భుజాలపై ఎక్కించుకొని క్యాంప్ ఆఫీస్ లోపలకు తీసుకొని వెళ్లి దించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 2 సంవత్సరాల 4 నెలల కాలంలో చేపట్టిన ప్రతి కార్యక్రమానికి పోలీస్ అధికారులు, సిబ్బంది అందించిన సహకారం అభినందనీయమని, బదిలీలలో భాగంగా బాపట్ల జిల్లా నుండి విజయనగరం జిల్లాకు వెళుతున్నప్పటికి మీ సేవలను ఎన్నడు మరువలేనన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో, నేరాల నియంత్రణలో, క్లిష్టమైన బందోబస్తు విధులు నిర్వహించడంలో పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయమన్నారు. జిల్లాలో పోలీస్ శాఖకు కావలసిన ఆర్ముడు రిజర్వ్ కార్యాలయాన్ని, ఏమ్.టి కార్యాలయాన్ని, పరేడ్ గ్రౌండ్, సిసిఎస్ పోలీస్ స్టేషన్, డాగ్ కెన్నల్ లను ఏర్పాటు చెయ్యడం జరిగిందని, సిబ్బంది సంక్షేమం నిమిత్తం వాటర్ ప్లాంట్, అల్పాహార క్యాంటీన్ లను ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ఎలక్షన్ విధులు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, సము ద్రతీరంలో పర్యాటకుల రక్షణ నిమిత్తం గజ ఈతగాళ్లను ఏర్పాటు చెయ్యడం, నాటుసారా, గంజాయి నియత్రిం చేందుకు చేపట్టిన వినూత్న కార్యక్రమాలు ప్రతి ఒక్కరి కృషి వల్ల సాధ్యం అయిందన్నారు. అందరం కలిసిక ట్టుగా పనిచేసినందువల్లే ఈ విజయవంతమైన ప్రయా ణం సాధ్యమైందన్నారు. దీనికి హెూంగార్డు స్థాయి నుంచి అడిషనల్ ఎస్పీ వరకు ప్రతి ఒక్కరికి పేరు పేరు నా ధన్యవాదాలు అని తెలిపారు. జిల్లా వదిలి వెళ్లిన ప్పటికీ ఎప్పుడు ఏ సాయం కావాలన్నా తన పరిధిలో చేయడానికి సిద్ధంగా ఉన్నానని, పోలీస్ వ్యవస్థలో బదిలీలు సర్వసాధారణమని, అందరిని వదిలి వెళ్ళడం బాధగా ఉందని భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పీ.విఠలేశ్వర్, ఏ.ఆర్ డిఎస్పీ ఎస్.చంద్రమోహన్, బాపట్ల డిఎస్పీ సిహెచ్.మురళీకృష్ణ, చీరాల ఇంచార్జి డిఎస్పి పి.జగదీష్ నాయక్, ఇతర సీఐలు, ఆర్.ఐ లు, ఎస్సైలు, ఆర్.ఎస్.ఐ లు, తదితరులు పాల్గొన్నారు.

# కర్మాగారం ప్రమాదాల నివారణపై జిల్లాస్థాయి సమావేశం నిర్వహించిన కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: పరిశ్రమలలో కర్మాగారం ప్రమాదాలు, ప్రాణ నష్టం జరగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు.కార్మాగారం ప్రమాదాల నివారణపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగింది.బాపట్ల జిల్లాలోని ప్రధాన కర్మాగారా లను అధికారులు తనిఖీలు చేసి నివేదిక పంపాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఇటీవల విజయవాడలోని అల్ట్రాటెక్ కర్మాగా రంలో ప్రమాదం జరగడంతో ప్రమాదాలపై ప్రభుత్వం అప్రమ త్తమైందన్నారు. కర్మాగారం ల భద్రతపై తనిఖీ చేయాలని జీఓ నెంబర్ 79ని విడుదల చేసిందన్నారు. ఆ మేరకు జిల్లాలో కాటన్, ఆక్వా, మిర్చి ప్రాసెసింగ్ చేసే తదితరమైన కర్మాగారం లో అమోనియం వినియోగించే ఫ్యాక్టరీలు19 ఉన్నట్లు గుర్తించామన్నారు. ప్రజలకు నష్టం జరగకుండా వాటిని తనిఖీలు చేసి భద్రతపై నివేదిక పంపాలన్నారు. ఏ ఫ్యాక్టరీలోనూ ప్రాణహాని జరగరాదని హెచ్చరించారు. ప్రమాద సంఘటనలకు తావు ఇవ్వరాదన్నారు. చట్టం పరిధిలోనే ప్రతి ఒక్క అధికారి పనిచేయాల్సి ఉందన్నారు. 15 రోజుల్లో తనిఖీలు చేసి సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. నిబంధనల ప్రకారం ఫ్యాక్టరీల ఏర్పాటు, నిర్వహణ ఉందా లేదా అనే అంశాలను పరిశీలించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే తక్షణమే చర్యలు ఉంటాయన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి నడుచుకోవాల్సి ఉందన్నారు.



ప్రమాదాలకు కారకాలు, నిర్లిప్తత, రక్షణ చర్యలు లేకపోతే నివేదికలో స్పష్టంగా పొందుపరచాలన్నారు. ముందుగా ప్రమాదాలు పసిగట్టి నివారణకు తీసుకోవలసిన చర్యలపై యాజమాన్యానికి, సాంకేతిక నిపుణులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ జీవోను అనుసరించి జిల్లాలోని ఫ్యాక్టరీలన్నింటిని ప్రతి మూడు నెలలకు ఒకసారి తనిఖీలు చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, పరిశ్రమల శాఖ జిఎం వై కృష్ణ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ జి రాఘవరెడ్డి, ఇన్స్పెక్టర్ ఆఫ్ చీఫ్ ఫ్యాక్టరీస్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ పరమేశ్వరరావు, ఇన్స్పెక్టర్ ఆఫ్ బ్రాయిలర్ తనిఖీ అధికారి శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఎలక్ట్రికల్ డి ఈ గీత, కార్మిక శాఖ సహాయ కమిషనర్ వెంకట శివ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# వేతనాలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ జై వెంకట మురళి

బాపట్ల, మేజర్‌న్యూస్: దినసరి వేతనాల కింద పనిచేస్తున్న వ్యక్తులకు వేతనాలు పెంచుతూ జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఉత్తర్వులు జారీ చేశారు. కార్మికశాఖ జిల్లా స్థాయి కమిటీ సమా వేశం మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాం పు కార్యాలయంలో జరిగింది. ప్రభుత్వ కార్యాల యాలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో దినసరి వేతనాల పద్ధతిలో పని చేస్తున్న వారికి సకాలంలో నగదు చెల్లిం పులు జరగాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.



అధిక నైపుణ్యం, నైపుణ్యం, పాక్షిక నైపుణ్యం, నైపు ణ్యం లేని వ్యక్తులకు కార్మిక చట్టం అనుసరించి దినసరి వేతనం పెంచుతూ కలెక్టర్ నిర్ణయం తీసు కున్నారు. తక్షణమే ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ ఆ మేరకు ఉత్తర్వులు అమలు చేయాలని ఆదేశించారు.ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో దినసరి వేతనాలు పొందుతున్న వ్యక్తులకు ఎన్ ఎం ఆర్(నామినల్ మాస్టర్ రూల్) పెంచుతున్నామన్నారు. అధిక నైపుణ్యం ఉన్న వారికి దినసరి వేతనం రూ.863లు ఉండగా, రూ.900లు పెంచామని, నైపుణ్యం ఉన్నవారికి రూ.821లు నుంచి రూ.850ల వరకు పెంచామ న్నారు. అలాగే పాక్షిక నైపుణ్యం ఉన్న వారికి రూ.713లు ఇస్తుండగా రూ.750లకి, నైపుణ్యం లేని వారికి దినసరి వేతనం కింద రూ.594లు ఇస్తుండగా ప్రస్తుతం రూ.650ల వరకు పెంచి నట్లు తెలిపారు. కార్మిక చట్టాలను అనుసరించి నూతన పెంపుదలను అధికారులు గుర్తించాలని, ఉల్లంఘన జరగకుండా అధికా రులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావే శంలో కార్మిక శాఖ సహాయ కమిషనర్ వెంకట శివ ప్రసాద్, సహాయ కార్మిక అధికారి సాయి జ్యోతి, మత్స్య శాఖ జెడి పి సురేష్, జల వనరులశాఖ ఈఇ డి మురళీకృష్ణ, డ్రైనేజీ విభాగం ఈఇ వెంకటరత్నం, శివరామకృష్ణ, శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదల కష్టపడే తత్వం నేర్పిన ఆవరణ ఈ వ్యవసాయ కళాశాల: డా. రామచంద్రారెడ్డి

బాపట్ల, మేజర్‌న్యూస్: వ్యవసాయ కళాశాల, బాపట్లలో 79వ వ్యవస్థాపక దినోత్సవాన్ని 16.7.24 న కళాశాల అసోసియేట్ డీన్ డాఎం పి. ప్రసూన రాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కళాశాల పూర్వ విద్యార్థి డా? బి. ఎస్. రామచంద్రా రెడ్డి, ఐటిసి లిమిటెడ్ లో సీనియర్ లీడ్ సైంటిస్ట్ రాజమండ్రి.గౌరవ అతిధులుగా విశ్వవిద్యాల యం రిజిస్ట్రార్ డా.శ్రీ గాజుల రామచంద్ర రావు పాల్గొ న్నారు. అసోసియేట్ డీన్ డా? పి ప్రసూన రాణి కళాశాల వ్యవస్థాపం దగ్గరనుంచి సాధించిన పురోగతి గురించి ఒక నివేదిక రూపంలో సమర్పించారు. దేశంలోనే అత్యున్న తమైన బిపిటి - 5204 వరి వెరైటీ 1983లో డాఎంఎం. వి.రెడ్డి చే ఇక్కడే సృష్టించబడిందని గర్వంగా తెలిపారు. సభను ఆదేశించి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా? గాజు ల రామచంద్ర రావు మాట్లాడుతూ దేశంలోనే అత్యు న్నతమైన వ్యవసాయ కళాశాలగా బాపట్ల వ్యవసాయ కళాశాల పేరు గడించిందని, 1945లో కేవలం ముగ్గురు విద్యార్థినులు మాత్రమే ఈ కళాశాలలో చేరారని, అయితే ఇప్పుడు విద్యార్థుల కంటే విద్యార్థినులే ఎక్కు వగా ఈ విద్యను అభ్యసించడానికి ఆసక్తి చూపిస్తు న్నారని, ఇది 65 శాతానికి పైగా ఉందని, ఇది గణనీ




యమైన మార్పు అని ఆయన అన్నారు. ఎన్ ఆర్ ఐ కోట సీట్లలో 80 శాతం మంది విద్యార్థులు ఈ కాలేజీ లోనే విద్య అభ్యసించడానికి ముందుకు వస్తున్నారని ఇది కళాశాల ప్రగతికి నిదర్శనం అన్నారు. ముఖ్య అతిధులు డాఎం బి.ఎస్.రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ కళాశాల పూర్వ విద్యార్థిగా ఈ ప్రాంగణంతో తనకున్న అనుబంధాన్ని ఆయన వివరించారు. కష్టపడేతత్వం, పట్టుదల లాంటి లక్షణాలు ఈ ప్రాంగణంలోనే నేర్చు కున్నానని అన్నారు.అందుబాటులో ఉన్న లైబ్రరీ సౌకర్యా లను వినియోగించుకోమన్నారు. ఈ ప్రాంగణంలో ఒక ప్రేరణ ఉంది. ఈ రోజుల్లో సెల్ఫోన్ల



కారణంగా తప్పి పోయిన వ్యక్తిగత సంబంధాన్ని గుర్తుచేస్తూ, జనాలతో మాట్లాడండి అని అన్నారు. ఈ సందర్భంగా గొప్ప ఉపాధ్యాయులను స్మరించుకు న్నారు.ప్రయత్నించి ఓడిపోయినా పర్వాలేదు, కానీ ప్రయత్నించడంలో ఓడిపో వద్దు అన్నారు. ఎంత ఎత్తు ఎదిగినా మానవత్వాన్ని, మనుషులకు సేవ చేసే భావనను మరిచిపోవద్దు అని ఉదాహరణలతో చెప్పారు. ఒక శాస్త్రవేత్త ఒక పోకడ అని అన్నారు. ఏ.ఏ.జి.టి.సి.డి. ఎగ్జిక్యూటివ్ మెంబెర్ డా కే సుశీల, అసోసియేట్ ప్రొఫెసర్. ది ఆంధ్రఅగ్రికల్చరల్ జర్నల్ ఎడిటర్ డాఎం లాల్ అహ్మద్, ప్రొఫెసర్ తదితరులు ప్రసంగించారు. ఉత్తమ సాంకేతిక ప్రచురణలు చేసిన విద్యార్థులైన బి. రెడ్డి లక్ష్మి, ఎం. బాల భారతి, ఎ.కావ్య కు పతకాలతో సత్కరించారు. విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పి. లక్ష్మి సాహితి, కే. కావ్య కు బంగారు పతకాలు బహుకరించారు.పూర్వ ప్రాచార్యులుగా విశిష్ట సేవలు అందించిన డా? గోపీచంద్దా, డా? బాలినేని వెంకటేశ్వర్లు, డాఎం శేషగిరిరావు, డా? ఉల్చి శంకరరావు, డాఎం పి. ఆర్. కే. ప్రసాద్, డా. జి.సుబ్బయ్య, డాఎం రత్నకుమారి, డాఎం పి.హరి ప్రసాద్ తదితరులను ఘనంగా సత్కరించారు. పూర్వ అడ్మినిస్ట్రేటివ్ అధికారులైన సి హెచ్ కోటేశ్వరరావు, కోల్, ఐ. కోటేశ్వరరావులను దుశ్శాలువలతో ఆత్మీయంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్వసభ సమావేశంలో ముత్తుముల




రాచర్ల, మేజర్‌న్యూస్: మండలం ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, మండల తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు అందరూ వేలాదిగా తరలివచ్చి అశోక్ అన్నకి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండలం తెలుగుదేశం నాయకుడు యోగానంద అలాగే ఒంగోలు పార్లమెంట్ కార్యదర్శి జి.జీవనేశ్వర్ రెడ్డి, రాచర్ల గ్రామ పార్టీ అధ్యక్షుడు దప్పిలి కాశిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కన్వీనర్లు బూత్ ఇన్చార్జితు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు అందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


## పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**- ఎమ్మెల్యే కొండయ్య**



చీరాల, మేజర్‌న్యూస్: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అధికారులు చిత్తశుద్ధితో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం చీరాల మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ చక్రవర్తి అధ్యక్షతన కౌన్సిలర్లు వార్డ్ సెక్రెటరీలతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సంద ర్భంగా చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య మాట్లాడు తూ తాగునీరు కాలుష్యం కాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని, పట్టణంలోని వార్డులలో పూర్తి స్థాయిలో శానిటైజేషన్ ఎప్పటికప్పుడు చేస్తూ ఉండాలని అన్నారు. మురుగు కాలువలలో నీరు నిలువ వుండకుండా చూడాలని పట్టణంలోని ప్రజలు సైతం తమ చుట్టుపక్కల నీరు నిలువకుండ చూసుకోవాలని అన్నారు. నీటి కాలుష్యం జరుగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజల ఆరోగ్య స్థితి గతులపై ఎప్పటికప్పుడు సచివాలయ సిబ్బంది సర్వేలు నిర్వ హించాలని అన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి చాతుర్మాస్య వ్రత దీక్ష ప్రారంభం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని సాధన మండలి బ్రహ్మ విద్యాశ్రమంలో ఈనెల 17 నుండి నవంబరు 12 వ తేదీ వరకు చాతుర్మాస్య జరుగుతాయని సాధన మండలి అధ్యక్షురాలు బుర్లే అరుణకుమారి మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బుధవారం ఉదయం గం 9 లకు ఆగమ వర్యులు శ్రీమాన్ దీవి నాగేశు వారిచే జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం ఉంటుందన్నారు.అనంతరం ఉభయ భాషా ప్రవీణ హరి అన్నయ్య శాస్త్రి వారిచే ఓంకార పతాకా విష్కరణ జరుగుతుందన్నారు.గం 10 లకు ఆధ్యాత్మిక ఉపన్యాసాన్ని హరి అన్నయ్య శాస్త్రి నిర్వహిస్తారని పేర్కొన్నారు.గం 12లకు కర్పూర యజ్ఞం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.చాతుర్మాస్య నాలుగు నెలలు,రోజుకు ఒక మాల(108)చొప్పున జరుగుతుందని,స్త్రీలు పురుషులు పిల్లలు ఎవరైనా ఈ వ్రతాన్ని చేయవచ్చునని అరుణకుమారి తెలిపారు.జపం చేయదలచిన వారు బి అరుణకుమారి 93981 21610,కోట యశోదాదేవి 76609 73767 నెంబర్లకు తెలియజేయగలరని ఆమె తెలిపారు.

# పేదల సమస్యలు పరిష్కారానికి ప్రధమ ప్రాధాన్యత





- యానాదుల కోసం ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
- ఆధార్, బర్త్ సర్టిఫికెట్లు, బ్యాంకు అంకౌంట్లు సౌకర్యాలు
- కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ విద్యాధరి

కందుకూరు,మేజర్‌న్యూస్: ప్రజల నిజజీవితంతో ఆధార్ ముడిపడి ఉన్నందున ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఉండటంతోపాటు ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందించాలనే లక్ష్యంతో ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని అందురు ఈ శిబిరాన్ని వినియోగించుకొని తమ పిల్లలకు మంచి చదువులు అందించాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. కందుకూరు పట్టణం ఒకటవ వార్డు ఏకలవ్య నగర్ (ఎస్టీ కాలనీ) లో విద్యాశాఖ సహకారంతో, జిల్లా గిరిజన సంక్షేమశాఖ(ఐటీడీఏ) ఆధ్వర్యంలో, గిరిజనులకు ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించిన కందుకూరు శాసనసభ్యులుఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. సబ్ కలెక్టర్ జి.విద్యాధరి హాజరైన ఈ కార్యక్రమంలో జనార్ధనకాలనీ ప్రాంతంలో ఎస్టీలకు అనేక సంవత్సరాల నుంచి ఆధార్ కార్డు లేకపోవడం, దానితో వారు సంక్షేమ పథకాలకు దూరంగా ఉండవలసి వచ్చిన నేపథ్యాన్ని ఎమ్మెల్యే నాగేశ్వరరావు గతంలోనే గుర్తించారు. ఎన్నికల ప్రచారంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న తరుణంలో అక్కడ నివసిస్తున్న ఎస్టీలు తమకు ఆధార్ కార్డులు ఇప్పించవలసిందిగా కోరగా మంగళవారం ఆధార్ అధికృత సెంటర్ ను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ, పేదవాడి సమస్యలను తీర్చడమే తమ ప్రధమ ప్రాధాన్యమన్నారు. సిబ్బంది స్థానిక ప్రజల వద్దకే వచ్చి కార్డులు జారీ చేయడం, మంచి కార్యక్రమం అన్నారు. వీటితోపాటు బర్త్ సర్టిఫికెట్లు ఇక్కడే జారీ చేస్తారని ఎమ్మెల్యే తెలియజేశారు. ఎస్టీ ప్రజల కష్టసుఖాలు తనకు తెలుసున్నారు. వారి అభ్యున్నతి కోసం పాటుపడాలనే ఉద్దేశంతోనే పట్టణ శివారు ప్రాంతంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈకేంద్రంలో బ్యాంకు అకౌంట్లు లేని వారికికూడా బ్యాంక్ అకౌంట్లు ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ అనాది నుండి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పనిచేసిన పార్టీ అని నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆనాడు ఎస్టీలకు ఎన్టీఆర్ పక్కా ఇళ్లను కట్టించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. నియోజకవర్గంలోని మండలాల్లో కూడా త్వరలో ఆధార్ స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు చెప్పారు. ఆధార్ కేంద్రంలో బర్త్ సర్టిఫికెట్లు, కొత్త ఆధార్ కార్డుల జారీ, పాత ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్ లింక్, పేర్లలో తప్పులు సరిచేయడం, బయోమెట్రిక్ అప్డేట్, 5 సంవత్సరాల పిల్లలకు చైల్డ్ ఆధార్ వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఆధార్ నమోదు కేంద్రంలో స్టేట్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్ వారి సౌజన్యంతో స్థానిక పేదలకు, ఎస్టీలకు జీరో బ్యాలెన్స్ అకౌంట్లు కూడా అక్కడికక్కడే ఇవ్వడం జరుగుతుందని ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు. సమస్యను తెలియజేసిన వెంటనే, ఇలాంటి కేంద్రాన్ని ఏర్పాటు చేయించిన సబ్ కలెక్టర్ కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. సబ్ కలెక్టర్ విద్యాధరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆధార్ అవసరమన్నారు. విద్యార్థుల చదువులకు, స్కాలర్షిప్ లకు, మెడికల్ బిల్లులు, రియంబర్స్మెంట్ కు ఆధార్ సేవలు అవసరమవుతాయన్నారు. ఎమ్మెల్యే సూచన మేరకు ఇక్కడ ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. కందుకూరు మున్సిపల్ కమిషనర్ కె.వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈనెల 23 నుంచి 27వ తేదీ వరకు ఎర్రవడ్డిపాలెం, తూర్పువడ్డిపాలెం, గుర్రంవారిపాలెం, జనార్ధన కాలనీ సచివాలయాల్లో, ఆధార్ ఎన్‌రోల్ మెంట్ కేంద్రాలు పనిచేస్తాయన్నారు. ఈ సేవలను పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని ఆయన తెలియజేశారు. కాగా ఈరోజు, కేంద్రం వద్దనే మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి స్థానికులకు వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో ఐటీడీఏ పీవో పరిమళ, తహసిల్దార్ చంద్రారెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం రెండు వార్డ్ లో చెరువు అలుగు వాగులో, మూడు రోజుల నుంచి జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు.

## జర్నలిస్టులు అంటే అంత చిన్న చూపా....?



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మద్దిపాడు సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద, రాజ్యసభ ఎంపి విజయసాయి రెడ్డి జర్నలిస్టులను అసభ్య పదజాలంతో దూషించి నందుకు మద్దిపాడు మేధావుల ఫోరమ్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. విజయసాయిరెడ్డి మీపై వచ్చిన ఆరోపణలపై వివరణ ఇచ్చేందుకు పెట్టిన ప్రెస్ మీట్‌లో మీరు వాడిన భాష తీవ్ర అభ్యంతరకరం. మీడియా ప్రతినిధులను అసభ్య పదజాలంతో మీరు దూషించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. పెద్దల సభ ప్రతినిధిగా ఉన్న ,మీకు మేము మంచి మర్యాదల గురించి చెప్పాల్సిన పనిలేదు. మీ భాష, ప్రవర్తన చూసి ప్రజలు ఛీ కొట్టినా సిగ్గురాలేదు, ఇంకా మీలో మార్పు రాలేదు. మీ మీద రాతపూర్వకంగా ఆరోపణ చేసింది శాంతి భర్త. మిమ్మల్ని జర్నలిస్టులు వివరణ అడిగితే మీరు జర్నలిస్టులనే రాయడానికి వీలులేని భాషలో దుర్భాషలాడారు. ప్రజాస్వామ్యంలో ఉన్నాము గుర్తుంచుకోండి. దీనికి నిరసనగా ప్రజాస్వామ్య వాదులు, మేధావులు అందరూ మద్దిపాడు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, జనసేన పార్టీ అధ్యక్షులు నున్నా బాలసుబ్రమణ్యం, కడియాల రఘుబాబు, మండవ గోపీచంద్, దేవభక్తుని ప్రసాదరావు, చుండూరి రఘురాం, ముళ్ళూరి మురళి, నాయుడు భానుచందర్, సుద్దపల్లి నరసింహా రావు, రెబ్బవరపు ప్రభాకర్, గంగవరపు జోసెఫ్, చుంచు హరిబాబు, చింతల శ్రీను, దుద్దుకూరి డేవిడ్, రావి నరసింహారావు, చిట్టిబోయిన అనిల్, పాటిబండ్ల చెంచయ్య, ఆశీర్వాదం, ఏలీయా, తేళ్ళ బాలకృష్ణ, రామాంజనేయులు, మేధావులు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ మంత్రిని కలిసిన అర్చకుడు గోపీచంద్



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా అర్చక సేవా సంఘం ప్రధాన కార్యదర్శి బృందావనం గోపీచంద్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి ని సచివాలయం లో కలిసి అర్చకుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా కృషి చేయాలి అని విజ్ఞప్తి చేశారు. ధూప దీప నైవేద్య పథకం పై తొలి సంతకం చేసిన మంత్రి వర్యులు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేయడం జరిగింది. అర్చకుల శ్రేయస్సుకు ప్రభుత్వం ఎప్పుడు కట్టుబడి ఉంటుంది అని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారని తెలిపారు.

# ఎమ్మెల్యే కొండయ్యకు సత్కారం



చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని రోటరీ క్లబ్ నందు జనసేన,బిజెపి నాయకుల ఆధ్వర్యంలో చీరాల శాసన సభ్యులు ఎం.ఎం.కొండయ్యను గజమాల, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర జనసేన నాయకులు అలా అనిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య మాట్లాడుతూ చీరాల నియోజకవర్గంలో చాలా సమస్యలు ఉన్నాయని, అవి కూడా నా దృష్టికి వచ్చాయని అన్నారు. వాటిలో ప్రధానంగా మురుగు నీటి సమస్య ఉందని అన్నారు. చీరాల విస్తీర్ణంలో చాలా పెద్ద ప్రాంతమని కానీ మురుగు కాల్వలు చాలా తక్కువగా ఉన్నాయని అన్నారు. రానున్న కాలంలో ఈ సమస్యను తీర్చుతానని అన్నారు. అంతే కాకుండా చాలా మందికి సొంత ఇల్లు లేదని తన దృష్టికి వచ్చిందని అన్నారు. ఇల్లు లేని వారికి సొంత ఇల్లు కట్టుకునే లాగా ప్రభుత్వం ద్వారా అవకాశం కల్పిస్తానని అన్నారు. అలాగే పెన్షన్లు అందని వారు చాలా మంది ఉన్నారని నియోజక వర్గంలో ఎక్కడకు వెళ్లిన మాకు పెన్షన్ అందలేదని అర్జీలు వస్తున్నాయని అన్నారు. నియోజకవర్గంలో ఎంతమంది ఉన్న వారందరికీ పెన్షన్లు వచ్చేలా చేస్తానని అన్నారు. ఇలా చాలా సమస్యలు ఉన్నాయని వాటన్నింటినీ రానున్న ఐదేళ్ల కాలంలో పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మామిడాల శ్రీనివాసరావు,అనుమకొండ కిషోర్, మార్కండేయులు, తోట రాజశేఖర్, పలవల శ్రీను, పుల్లయ్య నాయుడు, కారంపూడి పద్మిని, శిరీష, కాళికా, బీజేపీ నాయకులు బండారు పల్లి హేమంత్, కుమార్, మువ్వల రమణా రావు, కుమార్, భరణి రావు, చంద్ర, తెలుగుదేశం నాయకులు, చీరాల పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీను, మండల అధ్యక్షుడు గంజి పురుషోత్తం, కౌతరపు జనార్దన్, కొండ్రు రత్న బాబు, తెల్లప్రోలు నాగేశ్వర రావు, శ్రీనివాస తేజ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మొర్రి పిచ్చయ్యను సన్మానించిన పద్మశ్రీ సంతోష్ యాదవ్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఎవరెస్టు శిఖరాన్ని రెండుసార్లు అధిరోహించిన ప్రపంచంలోనే ఏకైక మహిళ పద్మశ్రీ సంతోష్ యాదవ్ ఇటీవల ఒంగోలు నగరంలో జై శ్రీ కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన 10వ తరగతి విద్యార్థుల ప్రతిభ అవార్డుల కార్యక్రమానికి హాజరైనారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లెలో హిందీ ఉపాధ్యాయుగా పనిచేస్తున్న డాక్టర్ మొర్రి పిచ్చయ్యను సన్మానించారు. వీరు మాట్లాడుతూ పర్యావరణ రక్షణ కోసం చెట్లు నాటాలని, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని తెలిపారు. జీవితంలో ఎవరైనా ఉన్నత శిఖరాల అధిరోహించాలంటే పట్టుదలతో వారి లక్ష్యాన్ని చేరుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ద్రావిడ దేశం కృష్ణారావు,డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, డాక్టర్ శ్రీకాంత్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 21న చిన్నగంజాంలో ఉచిత మెగా వైద్య శిబిరం

- ఎమ్మెల్యే ఏలూరి, ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ సంయుక్త వైద్య శిబిరం
- ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి: డాక్టర్ భరత్

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని ఎమ్మెల్యే ఏలూరి, ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ ఒంగోలు సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు డాక్టర్ భరత్ పేర్కొన్నారు. ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సూచనల మేరకు చిన్న గంజాం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలని ఎమ్మెల్యే ఏలూరి తలంపుతో చిన్నగంజాంలో ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గుండె వైద్య నిపుణులు, మెదడు నరాల వైద్య నిపుణులు, జనరల్ వైద్యులు, ఊపిరితిత్తు వైద్య నిపుణులు, ఆర్థోపెడిక్ తదితర విభాగాల వైద్యులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఈ క్యాంపులో బీపీ షుగర్ ఈసీజీ మొదలైన పరీక్షలను ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అవసరమైన వారికి మందుల అందిస్తామని తెలిపారు. ప్రజలందరూ మీ సదా అవకాశాన్ని వినియోగిం చుకోవాలని ఆయన కోరారు.

## హేతువాద సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం ఎన్జీవో హెూం నందు ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘ 23 వ ద్వైవార్షిక మహాసభ 14-7-2024 సాయంత్రం ఎన్.జి.ఓ.హెూం మీటింగ్ హాల్ , బాపట్ల లో ఎన్నుకున్న నూతన కార్యవర్గం అధ్యక్షులు కరణం రవీంద్ర బాబు, ఉపాధ్యక్షులు1.కరి హరిబాబు 2.లియాఖత్ అలి,ప్రధాన కార్యదర్శి షేక్ దరియావలి, సహాయ కార్యదర్శులు డి.రాజశేఖర్,సింహాద్రి యల్లమందారెడ్డి.ట్రెజరర్ రేజేటి వెంకటేశ్వర్లు.కార్యవర్గ సభ్యులు షేక్ బాబు,జి.పర్వతయ్య, కె.వి.వి. సత్యనారాయణ, వరికూటి వెంకటేశ్వర్లు, బండారు సురేష్, జి.వెంకటేశ్వరరావు, పెంట్యాల రాజా, తూమాటి హరిబాబు, కాకర్ల వెంకటేశ్వర్లు, కాకి రాజశేఖర్, షేక్ ముర్తూజ, నరాలశెట్టి రామమూర్తి, ఆర్.జగపతి రాజు, బి.హుస్సేని, కె.కన్నయ్య, ఆలూరి ప్రఫుల్లచంద్ర, టి.రాధాకృష్ణ మూర్తి, యు. దేవపాలన, కళ్యాణం చంద్రశేఖర్,నందం వెంకటశ్యామ్, కుర్రా హనుమంతరావు, మేడూరి సత్యనారాయణ, అందెల మల్లేశ్వరరావు, వి.ఆదిశేషయ్య, వి.చంద్రశేఖర్, హసన్ తార, గోరంట్ల శాంతారామ్, షేక్ చిన మస్తాన్, అబ్రహాం లింకన్, షేక్ దరియావలి.

# క్విస్‌లో ఎండోక్రైన్ డిసార్డర్ అంశంపై అవగాహన






ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక వెంగముక్కపాలెం నందు గల క్విస్ ఫార్మసీ కళాశాల ఏన్ఎస్ఎస్ యూనిట్ వారి ఆధ్వర్యంలో ఎండోక్రైన్ హార్మోన్ల సమతుల్యత వలన కలిగే రుగ్మతలు (ఎండోక్రైన్ డిసార్డర్) అనే అంశంపై ప్రముఖ కిమ్స్ హాస్పిటల్ ఎండోక్రైన్ వైద్యనిపుణులు డాక్టర్ గీతా ప్రియ దర్శిని అవగాహన నిర్వహించారు. కళాశాల ఫౌండర్ చైర్మన్ డాక్టర్ సూర్య కళ్యాణ్ చక్రవర్తి, వైస్ చైర్మన్ డా.శ్రీగాయత్రి, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.కిషోర్ బాబు తెలియజేశారు. డా.గీతా ప్రియదర్శిని మాట్లాడుతూ ఎండోక్రైన్ డిసార్డర్స్ ముఖ్యంగా వారసత్వంగా జీవన విధానంలో మార్పుల వలన సంభవిస్తాయని తెలియ చేశారు. అదేవిధంగా ఎండోక్రైన్ రుగ్మతలు రాకుండా తీసుకోవాల్సిన జాగర్తలు నివారణ చర్యలు, చికిత్స విధానాలపై ఏన్ఎస్ఎస్ వాలంటీర్‌కు, డాక్టర్ ఆఫ్ ఫార్మసీ, బీ-ఫార్మసీ విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఎండోక్రినాలాజికల్ లోపాల అత్యంత సాధారణ కారణాలు జన్యు ఉత్పరివర్తనలు ఆటో ఇమ్యూన్ డిజార్డర్స్, పర్యావరణ కారకాలు, అంటు వ్యాధులు, జీవనశైలి కారకాలు, వృద్ధాప్యం, కొన్ని మందులు ఎండోక్రైన్ వ్యవస్థను కూడా ప్రభావి తం చేస్తాయి. ఉదాహరణకు, కార్టికోస్టెరాయిడ్స్ అడ్రి నల్ హార్మోన్ల ఉత్పత్తిని అణిచివేస్తాయని తెలియ జేశారు. సకాలంలో రోగ నిర్ధారణ చేయగలిగేతే ఎటువంటి అసౌకర్యం లేకుండా సాధ్యమైనంత వరకు ఉత్తమమైన చికిత్సను అందించవచ్చు అని తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, కిమ్స్ మేనేజర్ అమర్నాథ్, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏన్ఎస్ఎస్ కోర్డినేటర్ ధనమూర్తి పర్యవేక్షించారు.

## హెలిన రాణి మృతి పార్టీకి తీరని లోటు: వరికూటి



చుండూరు,(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వైసిపి పార్టీ నాయ కురాలు,గ్రామ పంచాయతీ వార్డు సభ్యురాలు కూచిపూడి హెలినారాణి అకాల మృతి పార్టీకి తీరని లోటని వేమూరు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త వరికూటి అశో కబాబు అన్నారు.చుండూరు మండలం ఆలపాడు గ్రామానికి చెందిన వార్డు సభ్యురాలు,వైఎస్ఆర్సీపీ క్రియాశీలక కార్యకర్త కూచిపూడి హెలిన రాణి మంగళవారం ఉదయం గుండె పోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వేమూరు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త అశోక బాబు ఆమె గృహం వద్ద పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆర్థిక సాయం చేశారు.కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపారు.కూచిపూడి హెలిన రాణి అకాల మృతితో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయిం దని విచారం వ్యక్తం చేశారు.అశోకబాబు తో గ్రామ వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు అమృతలూరి సాంబశివరావు, చేబ్రోలు బోడియ్య, కూచిపూడి బుజ్జిబాబు,కూచిపూడి లేలిన్ బాబు,చేబ్రోలు రోహిత్ మరియు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కూచిపూడి హెలిన రాణి పార్థివ దేహానికి నివాళులర్పించారు.రాణి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## నలుగురు అధ్యాపకుల సేవలను పునరుద్ధరిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఒప్పంద పద్ధతిలో పనిచేస్తున్న నలుగురు అధ్యాపకుల సేవలను పునరుద్ధరిస్తూ జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా స్థాయి కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగింది. ప్రభుత్వ కళాశాలలో అధ్యాపకులుగా పని చేస్తున్న వారి పనితీరుపై కలెక్టర్ ఆరా తీశారు. ఆయా కళాశాలలో వారి బోధన పద్ధతులు, విద్యార్థుల ఉత్తీర్ణత ఆధారంగా సంబంధిత దస్త్రాలను పరిశీలించిన తదుపరి ఒప్పంద ఉద్యోగాల పునరుద్ధరణకు కలెక్టర్ ఆమోదము ద్ర వేశారు. ఈ సమావేశంలో చీరాలలోని వైఏ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ప్రధాన ఆచార్యులు, కమిటీ కన్వీ నర్ ఎం మురళి, అద్దంకి కళాశాల ప్రధానాచార్యులు వి మోహన్ రావు, రేపల్లె కళా శాల ప్రధానాచార్యులు రవి చంద్ర, బాపట్ల కళాశాల ప్రధానాచార్యులు ఏ రమణా రావు, తదితరులు పాల్గొన్నారు.

## వంట కాలువలు మురుగు కాలువలు మరమ్మత్తులు చేయాలి: సీహెచ్ గంగయ్య



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని సిపిఎం కార్యాలయంలో గోళ్ళ నాగరాజు అధ్యక్షతన సిపిఎం మండల కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి సిపిఎం పార్టీ బాపట్లజిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య,జిల్లా కమిటీ సభ్యులు టి కృష్ణమోహన్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో గంగయ్య మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని,కృష్ణ డెల్టా ప్రాంతంలో రైతాంగం,కౌలు రైతులు వ్యవసాయ పనులకు సిద్ధమవుతున్నారన్నారు.పంట కాలువలకు సాగు నీటి ని కూడా విడుదల చేశారు.కృష్ణ డెల్టా ప్రాంతంలో చివరి భూముల వరకు నీరు చేరేందుకు అవసరమైన కాలువ మరమత్తులను ఈ ప్రాంతంలో చేయలేద న్నారు. బాపట్ల జిల్లాకు రూ 12 కోట్లు కేటాయించామని అధికారులు ప్రకటించారు,కాని క్రింది స్థాయిలో పనులు ఎక్కడ చేసిన పరిస్థితి లేదని,అదే విధంగా పంటలు వేసిన తర్వాత మురుగు నీరు పోయేందుకు కూడా మురుగు కాలువలలో ఉన్న గుర్రపు డెక్క, తూటికాడను కూడా తొలగించి వాటిని మరమ్మత్తులు చేయాల్సిన అవసరం కూడా ఉన్నదన్నారు. గతంలో మురుగు కాలువల మరమ్మత్తులు చేయకపోవడం వలన పండిన పంటలు చాలా రోజులు వరకు నీటి లోని మునిగిపోయి రైతాంగం నష్టపోయిన పరిస్థితి ఏర్పడినదని,అటువంటి పరిస్థితులు రైతాంగం ఎదు ర్కొనకుండా ముందస్తుగా మురుగు నీరు పోయే విధం గా వెంటనే మరమ్మతులు నిర్వహించాలని, నూతన ప్రభుత్వం ఆ విధమైన ప్రణాళిక వేసుకొని పంట కాలువలు,మురుగు కాలువలను వెంటనే మరమ త్తులు చేయాలని ఈ సందర్భంగా కోరారు. అదేవి ధంగా వ్యవసాయం కౌలు రైతుల ఎక్కువ చేస్తున్న పరిస్థితి ఉందని,అటువంటి వారికి ప్రభుత్వం ఎటు వంటి షరతులు లేకుండా కౌలు కార్డులు ఇవ్వాల్సిన అవసరం ఉన్నదన్నారు.వైఎస్ఆర్ ప్రభుత్వం కౌలు రైతుకు కార్డు యి వ్వడానికి రైతు సంతకం అనే నిబంధన పెట్టడం వల్ల కవులు చేసుకుంటున్న రైతులు ప్రభుత్వం నుంచి వచ్చేటువంటి సహాయ సహకారాలు అందుకే లేకపోతున్నారన్నారు. వారికి రైతు భరోసా రావాలన్నా,పంట నష్ట పరిహారం అందాలన్నా, ఎరువులు సబ్సిడీగా తీసుకోవాలన్న కౌలు కార్డు కావాలి కాబ ట్టి గ్రామసభల ద్వారానే కౌలు రైతులను గుర్తించి,రైతు సంతకంతో సంబంధం లేకుండా కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం చేసిన రైతు సంతకం ఉంటే కవులు కార్డు ఇస్తామనే నిబంధనను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు మురుగుడు సత్యనారాయణ, రామస్వామి, దీపాల సత్యనారాయణ, అహరోను,మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

## రైతులపై పెట్టిన అక్రమ కేసులు తొలగించాలి: నల్లమడ రైతు సంఘం



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: ముగ్గురు ముఖ్య మంత్రులు చేసిన వాగ్దానాలు అసెంబ్లీ లో ప్రకటనలు ఆచరణలో నోచుకోని గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగించాలని నల్లమడ వాగును అభివృద్ధి చేయాలని దీక్ష చేపట్టిన రైతులు పై పెట్టిన అక్రమ కేసులు తొలగించాలని అన్నారు నల్లమడ రైతు సంఘం అధ్యక్షుడు డాక్టర్ కొల్లా రామ్మోహన్ రావు.బాపట్ల మండలం చెరువు జమ్ములపాలెం రామాలయం నందు మంగళవారం నల్లమడ రైతు సంఘం సమవేశం కాపు వెంకట కమలాకర్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు ఛానల్ ను పర్చూరు వరకూ పొడిగించాలని నలమడ వాగు ను అభివృద్ధి చేయాలని 8 దశాబ్దాలపైగా పెదనందిపాడు, పర్చూరు ప్రాంత ప్రజలు ఆందోళన చేస్తున్న విషయం మీకు తెలిసిందే. ముగ్గురు ముఖ్యమంత్రుల వాగ్దానాలు అసెంబ్లీ ప్రకటనలు ఆచరణకు నోచుకోలేదు. 2023, జూన్ 28 నుండి గుంటూరు జిల్లా కలెక్టర్ గారి ఆఫీసు ఎదురుగా వందలాదిమంది రైతులు 20 రోజులు పైగా నిరసన దీక్ష చేశారు. ఆ సందర్భంలో రాష్ట్ర నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించి రైతులకు సంఘీభావం తెలిపారు.21 వ రోజు న నిరసన దీక్షా శిబిరాన్ని పోలీసులు ఆక్రమించి నిరసన దీక్ష ను భగ్నం చేశారు. నిరసన దీక్ష చేయటానికి వస్తున్న రైతులను, నిరసన దీక్ష ను భగ్నం చేసి, ఆందోళనపై దాడి తర్వాత 29 మంది రైతులపై పోలీసులు కేసులు పెట్టారు. అందులో 16 మంది మహిళా రైతులపై అక్రమ కేసులు పెట్టారు. అత్యంత శాంతియుతంగా ఆందోళన చేస్తున్న 29 మంది రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. గుంటూరు ఛానల్ ను పర్చూరు వరకు పొడిగించుటకు నిధులు కేటాయించి, అవసరమయిన చర్యలనన్నిటినీ కాలపరిమితి తో కూడిన ప్రణాలిక తో నీరందించే చర్యలు వెంటనే చేపట్టాలని కోరారు. తరచు నల్లమడ వరదల వలన ముంపుకు గురవుతున్న ఈ ప్రాంతానికి శాశ్వత వరద నివారణ కోసం ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసింది. 2016 లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాకుమాను లో నల్లమడ వరద నివారణకు నిధులు కేటాయిస్తున్నా మని ప్రకటించారని దీనిపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి వరద ముంపు గురవుతున్న పొలాల రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ విజయకుమార్, మానం విజేత, వైఏ చౌదరి,కామేపల్లి కృషి బాబు, జిల్లలమూడి సర్పంచ్ గండికోట సుబ్బయ్య, పువ్వాడ బసంత్ కుమార్, పంగులూరి శ్రీనివాసరావు రైతులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్‌కి ఆత్మీయ వీడ్కోలు






ఒంగోలు, మేజర్‌న్యూస్: ఇటీవల జరిగిన సాధారణ బదిలీల నేపథ్యంలో మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీకి పోలీస్ అధికారులు, సిబ్బంది ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో పోలీస్‌లు అధికారులు, సిబ్బంది సంపూర్ణ సహకారం అందించడం వలన ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించగలిగామని, పోలీస్ యంత్రాంగం సహకారాన్ని ఎస్పీ కొనియాడారు. శాంతి భద్రత, నేరాల నియంత్రణ, బందోబస్తు, ఎలక్షన్ సమయంలో సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించారని, దీనికి హెూంగార్డు స్థాయి నుంచి అడిషనల్ ఎస్పీ వరకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరూ అంకిత భావం, నిబద్ధతతో మరింత ఉత్సాహంతో విధులు నిర్వహించాలని, విధుల్లో ఎలాంటి సవాళ్లు ఎదురైనా వాటిని అధిగమించి ముందుకు సాగాలని, కొత్త చట్టాలపై పూర్తి అవగాహన పెంచుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ జిల్లా పోలీస్‌శాఖ ప్రతిష్ట పెంచాలని ఆకాక్షించారు. బదిలీపై జిల్లా వదిలి వెళ్లినప్పటికీ ఎప్పుడు ఏ సాయం కావాలన్నా తన పరిధిలో చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఎన్నికల విధి నిర్వహణలో జిల్లా ఎస్పీ సహకారం, దిశానిర్దేశం మరువలేనిదని, పోలీస్ సిబ్బందికి సదా అండగా నిలిచి తమలో మానసిక స్థైర్యాన్ని పెంపొందించారని, సిబ్బంది సంక్షేమానికి విశేష కృషి చేసారని ఎస్పీని పోలీస్ అధికారులు, సిబ్బంది కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ (క్రైమ్ )ఎస్ వి.శ్రీధర్‌రావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు, డీపీఓ ఏఓ సులోచన, డిఎస్పీలు కిషోర్‌బాబు, రామరాజు, అశోక్ వర్ధన్, బాల సుందరం, పోలీస్ లీగల్ అడ్వైసర్ వేణుగోపాల్, సీఐలు, ఆర్‌ఐలు పాల్గొన్నారు.

# సూర్యనారాయణపై అక్రమ కేసులు ఎత్తివేయాలి: కిరణ్ కుమార్‌రెడ్డి

**ప్రభుత్వ ఉద్యోగుల సంఘం**
**జిల్లా కమిటి నిరసన**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సూర్య నారాయణపై గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని సంఘం జిల్లా అధ్యక్షులు కిరణ్‌కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళఎంరం అక్రమ కేసులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ ఒంగోలులోని తాలూకా ఆఫీసుల సముదాయంలో గల సంఘ కార్యాలయం ఎదురు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఉద్యోగుల హక్కులకై నిరంతరం ఉద్యమిస్తే సంఘం ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అని అన్నారు. అలాంటి సంఘానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణపై గత వైసిపి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం సూర్యనారాయణపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వరకుమార్, సహాధ్యక్షుడు మసూద్ అలీ, కోశాధికారి భాను, ఒంగోలు టౌన్ అధ్యక్షులు రంగారెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు రామన వెంకటేశ్వర్ రెడ్డి, యాదవ్, గురుదేవి, పెన్షన్ వింగ్ నుంచి రాజ్ కుమార్, ఒంగోలు తాలూకా అధ్యక్షులు సురేశ్ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, కాట్రగడ్డ ప్రసూన, శ్రీదేవి8, బేబీ, అందరూ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# రోటరీ ఆధ్వర్యంలో మాతాశిశు ఆరోగ్యంపై అవగాహన



అద్దంకి మేజర్‌న్యూస్: రోటరీక్లబ్ ఆఫ్ సింగంకొండ అద్దంకి ఆధ్వర్యంలో మలాది శ్రీనివాసరావు సౌజన్యముతో గాజులపాలెం అర్బన్ ప్రైమరీ హెల్త్‌సెంటర్ దగ్గర బాలింత, గర్భిణీ స్త్రీలకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహనా కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ గొట్టిపాటి జయసింహా మాట్లాడుతూ తల్లి ఆరోగ్యంగా ఉంటేనే పుట్టబోయే బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటారని, అందువలన గర్భిణీలు మంచి ఆహారం తీసుకోవాలని క్రమం తప్ప కుండా వైద్యుని సలహాలు, ఆరోగ్య సిబ్బంది సూచనలు పాటిస్తూ, తీసుకోవలసిన వాక్సిన్స్ తగిన సమయంలో తీసుకొంటూ జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు.తమ వైద్యశాలలో అవస రమైన అన్ని రకాల సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు రోటరీ క్లబ్ వారిని, ప్రత్యేకించి కార్యక్రమ దాత మలాది శ్రీనివాసరావుని అభినందించారు. ఇతర వక్తలు మాట్లాడుతూ స్త్రీ జన్మ ఉన్నత మైనదని, మాతృత్వం దేవుడిచ్చిన వరమని, ఎల్లపుడు ఆనందంగా, ఉల్లాసంగా, హుషారుగా ఉండాలని, మంచి ఆహారం తీసుకోవాలని అప్పుడే మంచి ఆరోగ్యమైన బిడ్డలు జన్మిస్తారని పేర్కొన్నారు. మలాది శ్రీనివాసరావుకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య అధ్యక్షత వహించిన ఈ సభలో సెక్రటరి చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, అసిస్టెంట్ గవర్నర్ షేక్ మహమ్మద్ రఫీ, పూర్వ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు, అద్దంకి లేవి ప్రసాద్, నర్రా శ్రీ లక్ష్మి, డాక్టర్ ఉబ్బా దేవ పాలన, పువ్వాడ రామకోటేశ్వరావు,పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి,, టి.బాబురావు, కె. నాగయ్య, పి. ఆంజనేయులు, రోటరీ స్త్రీ సంక్షేమ డైరెక్టర్ కొల్లా భువనేశ్వరి, కుంచాల శ్రీ విద్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ముందుగా 40 మంది గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారాన్ని అందించారు. కార్యక్రమం అనంతరం డాక్టర్ జయసింహను రోటరీ సభ్యులు శాలువా తో ఘనంగా సన్మానించారు.

# కౌలు కార్డుల జారీపై రైతులకు అవగాహన



పొదిలి, మేజర్‌న్యూస్: కౌలు కార్డుల జారీపై మంగళవారం మండలంలోని కుంచేపల్లి, పాములపాడు గ్రామాల్లో కౌలు రైతులకు తహసిల్దార్ మహమ్మద్ జియా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి కౌలు రైతును గుర్తించి వారికి కౌలు కార్డులు మంజూరు చేయాలని చెప్పారు. కౌలుదారుల చట్టం ప్రకారం కౌలు కార్డుకు 11 నెలల కాల పరిమితి ఉంటుందని తెలిపారు. కౌలు కార్డు జారీలో భూ యజమానికి కౌలు రైతుకు మధ్య అగ్రిమెంట్ పై గ్రామ రెవెన్యూ అధికారి సంతకం ఉంటుందని, సంతకం చేసేటప్పుడు భూరికార్డులు పరిశీలించి సంతకం చేయాలని సూచించారు. సదరు కౌలుదారుడు దరఖాస్తు చేసిన మూడు రోజుల్లో కౌలు కార్డు జారీ చేయాలని చెప్పారు. ఒకే కుటుంబం సభ్యులకు కౌలు కార్డు జారీ చేయకూడదని కౌలు కార్డు పొందిన రైతుకు వేసిన పంటపై మాత్రమే హక్కు ఉంటుందని పేర్కొన్నారు. సంబంధిత భూయజమాని ఆ గ్రామంలో లేనట్లయితే ఈమెయిల్ ,ఫోన్ ద్వారా అంగీకారం వెల్లడించ వచ్చునని తెలిపారు. మండల వ్యవసాయ శాఖ అధికారి షేక్ జైనులుద్దీన్ మాట్లాడుతూ గ్రామ వ్యవసాయ సహాయకులు కౌలు రైతులను విధిగా గుర్తించి వారికి గ్రామ రెవెన్యూ అధికారుల నుంచి కౌలు కార్డు ఇప్పించాలని చెప్పారు. ప్రతి కౌలు రైతు సాగుచేసిన పంటలను గుర్తించి పంట నమోదు చేసి ప్రభుత్వం నుంచి వచ్చు వంట నష్టపరిహారం ,విత్తనాల సబ్సిడీ, పంటల భీమా, బ్యాంకు రుణాలువచ్చేటట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జెఈఈ అడ్వాన్స్‌డ్‌లో ర్యాంకు సాధించిన విద్యార్థికి నగదు బహుమతి



కందుకూరు, మేజర్‌న్యూస్: పేద, మధ్యతరగతి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ విద్య ను అందించి ఐఐటి ర్యాంకర్లు గా చేయడమే తమ ధ్యేయం బిఆర్ ఆక్స్‌ఫర్డ్ ఐఐటి, మెడికల్ అకాడమి యాజమాన్యం పేర్కొనింది. కందుకూరు బిఆర్ ఆక్స్‌ఫర్డ్ ఐఐటి, మెడికల్ అకాడమి విద్యార్థి శ్యామ్ సిద్విలాస్ జాతీయ స్థాయిలో నిర్వహించబడిన జెఈఈ అడ్వాన్స్‌డ్ -2024లో ఆల్ ఇండియా ర్యాంక్ 2204 సాధించి ప్రతిష్టాత్మక విద్యాసంస్థ ఐఐటి ధార్వాడలో సిఎస్‌ఈ బ్రాంచ్‌లో సీటు సాధించిన సంగతి తెలిసిందే.అయితే ఈ సందర్భంగా మంగళవారం బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ మొట్టమొదటి సారిగా కందుకూరు విద్యారంగ చరిత్రలో ఇంటర్మీడియట్‌తో పాటు ఇంటిగ్రేటెడ్ ఐఐటి ప్రోగ్రాం ద్వారా మావిద్యార్థి శ్యామ్‌సిద్విలాస్ ఐఐటీలో సీటు సాధించడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా ఆవిద్యార్థిని, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా ఆయన అభినందించారు. అనంతరం బిఆర్‌ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల తరపున ఆ విద్యార్థికి 50000 రూపాయల నగదును బహుమతిగా అందజేశారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు, ప్రిన్సిపాల్స్ షాహుల్ హమీద్,ఇర్ఫాన్,తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇంటూరికి ధన్యవాదాలు తెలిపిన యానాదుల సంఘం నాయకులు



కందుకూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో ఉన్న ఎస్టీ యానాదులకు ఆధార్‌కార్డులు విషయంలో ఎదుర్కొన్న సమస్యలు పరిష్కారం దిశగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరినాగేశ్వరరావు చర్యలు తీసుకోవడం ఆనందంగా ఉందని ఎస్టీ యానాదుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు చేవూరి దుర్గాప్రసాద్, ప్రకాశం జిల్లా మహిళా అధ్యక్షురాలు మల్లవరపు సీత ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా చేవూరి దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ కందుకూరు పట్టణంలోని ఒకటో వార్డు ఏకలవ్యనగర్‌లో ఏర్పాటుచేసిన ఆధార్‌కార్డ్ సెంటర్ వలన ఎస్టీ యానాదులకు కేవలం ఆధార్ కార్డు లేకపోవడం వలన పిల్లలు స్కూల్లో చేర్చుకోవడం లేదు ప్రభుత్వం నుంచి వస్తున్నటువంటి సంక్షేమ పథకాలు అన్నీ కోల్పోతున్నారన్నారు. ఈ మొబైల్ ఆధారం కేంద్రం వల్ల ఆధార్ సమస్యలు తొలగిపోయే అవకాశాలు అత్యధికంగా ఉన్నాయని ఇది మా ఎస్‌టి యానాదులకు ఒక మంచి శుభ సూచికమని ఆయన అన్నారు. మా సమస్యల పరిష్కార దిశలో ఎమ్మెల్యే శ్రీకారం చుట్టినందుకు ఎస్‌టి యానాదుల సంక్షేమ సంఘం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

అద్దంకి మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని రోటరీ అసిస్టెంట్ గవర్నర్ అడ్వకేట్ షేక్ మొహమ్మద్ రఫీ అన్నారు. అంతర్జాతీయ లా దనోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి, మరియు రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు సంయుక్త ఆధ్వర్యంలో కె ఆర్ కె ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు, సివిల్, క్రిమినల్ చట్టాలపై అవగాహనా సదస్సు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. సివిల్ చట్టాలపై న్యాయవాది గొట్టిపాటి శ్రీనివాసరావు, క్రిమినల్ చట్టాలపై న్యాయ వాది మరియు రోటరీ అసిస్టెంట్ గవర్నర్ షేక్ మహమ్మద్ రఫీ ప్రసంగించారు.విద్యార్థులు, ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి సత్ప్రవర్తనతో మెలగాలని పేర్కొన్నారు. భారత దేశంలో న్యాయ వ్యవస్థ ప్రజలందరికి సమ న్యాయం అందిస్తుందని, చట్టం ముందు అందరూ సమానులే నని పేర్కొన్నారు.ఈ సభలో రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి మరియు మార్టూరు అధ్యక్షులు చప్పిడి వీరయ్య, మద్దుమాల కోటేశ్వరరావు, మార్టూరు రోటరీ సెక్రటరి సాంబశివరావు, అద్దంకి లేవి ప్రసాద్,కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ ఎం. హనునంతరావు, అధ్యాపకులు అశోక్ కుమార్,శికామణి, దాస్. వి. ప్రసాద్, కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.తమ కళాశాలలో అంతర్జాతీయ లా దినోత్సవం ఏర్పాటు చేసినందుకు రోటరీ సంస్థ వారిని వైస్ ప్రిన్సిపాల్ హనుమంతరావు అభినందించారు.

# అన్నా క్యాంటీన్లకు విరాళాలు వెల్లువ

స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న దాతలు

ఎమ్మెల్యే దామచర్లకు పలువురు విరాళాలు అందజేత

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అన్నా క్యాంటీన్లకు విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. పేదవాని ఆకలి తీర్చేందుకు తెలుగు దేశం పార్టీ ప్రవేశపెట్టిన అన్నా క్యాంటీన్లు వైసిపి ప్రభుత్వం రావడంతో మూతపడ్డాయి. నేడు ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే మళ్లీ అన్నా క్యాంటీన్లు పునర్జన్మ పోసుకున్నాయి. ఒంగోలులో 4 అన్నా క్యాంటీన్లు తిరిగి పున:ప్రారంభమయ్యాయి. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ తన సొంత నిధులతో క్యాంటీన్లు నడుపుతున్నారు. ఈ క్రమంలో కొంత మంది దాతలు స్వచ్ఛందంగా ముందుకు క్యాంటీన్ల నిర్వాహణకు విరాళాలను అందజేస్తున్నారు. మంగళవారం తెలుగు మహిళా ప్రకాశం జిల్లా అధ్యక్షురాలు రావుల పద్మజ రూ.50వేలు, చేజర్ల సర్పంచ్ చాగంటి రవికుమార్‌రెడ్డి రూ.50వేలు, దేవారెడ్డి శరత్ బాబు రూ 15 వేలు నగదు చెక్కులను







శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారిని దామచర్ల అభినందనలు తెలియజేశారు. పేద ప్రజలు ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ల నిర్వాహణకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందించడం సంతోషించాల్సిన విషయం అన్నారు.

## ప్రజలకు తొలి ఏకాదశి శుభాకాంక్షలు

### ఎంపి మాగుంట, యువ నేత రాఘవరెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజలందరికి తొలి ఏకాదశి శుభాకాంక్షలను ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డితో పాటు ఆయన తనయుడు, యువ నేత మాగుంట రాఘవరెడ్డిలు తెలియజేశారు. హిందువుల తొలి పండుగగా ఖ్యాతి చెందిన తొలి ఏకాదశి పండుగకు ప్రత్యేక స్థానమున్నది. సంవత్సరంలో వచ్చే 24 ఏకాదసులలో ఆషాడ శుద్ధ ఏకాదశినాటి నుండి శ్రీ మహా విష్ణువు నాలుగు నెలలపాటు క్షీర సాగరంలో శేషతల్పంపై శయనిస్తాడు. ఈ రోజున ఉపవాసం వుండి, జాగరణ చేసి, శ్రీ మహా విష్ణువును పూజించినచో విశేష ఫలితాలు మనకు కలుగుతాయని పురాణాలు తెలియజేస్తున్నాయి. జిల్లా ప్రజలందరూ తొలి ఏకాదశి రోజున ఉపవాసం వుండి, జాగరణ చేసి, శ్రీ మహా విష్ణువును పూజించి, విశేష ఫలితాలు పొందవలసినదిగా కోరుచూ తొలి ఏకాదశి పండుగ శుభా కాంక్షలు తెలిపారు.

## నేడు మండలంలో మంత్రి గొట్టిపాటి పర్యటన



సంతమాగులూరు మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ బుధవారం మండలంలో పర్యటించనున్నట్లు బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు స్థానిక పుట్ట వారి పాలెం అడ్డ రోడ్డు నందుగల మంత్రి గొట్టిపాటి అతిథి గృహంలో ఉదయం 11 గంటలకు మండలంలోని నాయకులు కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు మండల పరిధిలోని అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరారు.

## ఎస్సీ, ఎస్టీ సామాజిక అభివృద్ధికి బ్యాంకు రుణాలు మంజూరు చేయండి





### ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల మేజర్‌న్యూస్: వ్యవసాయ రంగానికి బ్యాంకర్లు అధిక ప్రాధాన్యత నివ్వాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ చెప్పారు. వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ బ్యాంక్ అధికారులంతా సహకరించాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీల సామాజిక అభివృద్ధికి రుణ సదుపాయం కల్పించాలని ఆయన కోరారు. ప్రాధాన్యత రంగాలకు బ్యాంకర్లు అధిక రుణాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. జిల్లా స్థాయి బ్యాంకర్ల సమీక్ష సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూపొందించిన వార్షిక ప్రణాళికను జిల్లాకలెక్టర్ ఆమోదించారు. వ్యవసాయంపై ఆధారపడిన బాపట్ల జిల్లాలో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతనిచ్చి రుణ సదుపాయం కల్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రాధాన్యత, ప్రాధాన్యత లేని రంగాలకు కలిపి మొత్తంగా ఈఆర్థికసంవత్సరంలో రూ.13,443.60 కోట్లు రుణం ఇవ్వాలని రూపొందించిన ప్రణాళికను ఆమోదిస్తున్నట్లు కమిటీ చైర్మన్, కలెక్టర్ ప్రకటించారు. ప్రణాళికలో ప్రాధాన్యత రంగాలకు రూ.11,719 కోట్ల రుణాలు ఇవ్వాలని ఆయన చెప్పారు. ప్రాధాన్యత లేని రంగాలకు రూ.1,724కోట్ల రుణాలు ఇవ్వాలని వివరించారు. ప్రాధాన్యత రంగంలోనే తొలి ప్రాధాన్యతగా వ్యవసాయానికి రూ.10,053కోట్ల రుణాలు ఇవ్వాలన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు రూ.1,153.33కోట్లు కేటాయించాలన్నారు. విద్యా రుణాలు, గృహ నిర్మాణాలు, విద్యుద్ధీకరణ, సామాజిక అవసరాలు, తదితరమైన ప్రాధాన్యత రంగాలకు రూ.512 కోట్లు రుణాలు ఇవ్వాలన్నారు. వార్షిక ప్రణాళికను తక్షణమే అమలులోకి తీసుకురావాలని ఆయన సూచించారు.బాపట్ల జిల్లా ఏర్పడినప్పటి నుంచి రూ.20,272కోట్ల రుణాలు అందించినట్లు జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. అందులో వ్యవసాయరంగానికి రూ.12,792 కోట్లు కాగా, పరిశ్రమలకు రూ.1,611కోట్లు, ఇతర ప్రాధాన్యత రంగాలకు రూ.921 కోట్లు, ప్రాధాన్యత లేని రంగాలకు రూ.4,947కోట్లు రుణాలు ఇచ్చినట్లు వివరించారు. బాపట్ల జిల్లాలో 28 బ్యాంకులు పనిచేస్తున్నాయన్నారు. ప్రధానంగా సిసిఆర్ సి కార్డులు జారీచేసి రుణ సదుపాయం కల్పించాలన్నారు. యాంత్రిక పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహించాలన్నారు.ఆర్.బి.ఐ నిబంధనల ప్రకారం గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ.10,743కోట్లు రుణం ఇవ్వాలని లక్ష్యం కాగా రూ.12,792కోట్ల రుణాలు పంపిణీ జరిగిందని జిల్లా కలెక్టర్ అన్నారు. గతేడాది లక్ష్యాలకు మించి రుణాలు ఇవ్వడంపై అభినందించారు. లక్ష్యాలను చేరుకోవడంతో పాటు నిర్దేశించిన అన్ని రంగాలకు రుణాలు నూరు శాతం చేరాలని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకానికి అవసరమైన నగదు ముందుగా సిద్ధం చేసుకోవాలని బ్యాంక్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీలు అధికంగా ఉన్నందున ఆ సామాజిక వర్గాలకు లక్ష్యం మేరకు రుణాలు చేరేలా చూడాలన్నారు. ఫిక్స్ డిపాజిట్‌లు అధికంగా ఉన్నాయని, వాటిని గుర్తించి సదరు ఖాతాదారులకు వాటిని చెల్లించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, లీడ్ బ్యాంకు కన్వీనర్ మాధురి, ఎల్ డి ఎం శివకృష్ణ, నాబార్డు డిడిఎం రవికుమార్, ఆర్ బి ఐ నవీన్, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టుకు భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

- భూ సమస్యలపై వచ్చే అర్జీలకు పరిష్కారం చూపాలి
- జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా రెవెన్యూ అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో వివిధ జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్ట్సుకు సంబంధించి చేపట్టిన భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయుటకు సంబంధిత రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల్ క్రిష్ణతో కలసి రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఎస్.డి.సిలు, అటవీ శాఖ అధికారులు, ఐటిడిఏ, సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ అధికారులతో సమావేశమై, జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్ట్సుకు సంబంధించి చేపట్టిన భూసేకరణ ప్రక్రియ పురోగతి, 22 ఏ డిలీషన్స్, సిసిఆర్సి కార్డ్స్ జారీ, మీకోసం అర్జీల పరిష్కారం, మీ సేవ, సచివాలయాల సర్వీసెస్, ఆర్ఓఎఫ్ఆర్ క్లయిమ్స్ పెండింగ్, కోర్టు కేసులు తదితర అంశాలపై సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు ఇవ్వడమైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ముటేషన్, రీసర్వే, వెబ్ లాండ్ లో పేరు నమోదు తదితర భూ సమస్యలపై ప్రజల నుండి వచ్చే అర్జీలపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరిం చదగిన సమస్యలను సత్వరం పరిష్కరించాలని, పరిష్కారం చేయలేనివి ఏ కారణం వలన పరిష్కారం చేయడం లేదో నిర్ధిష్టమైన కారణాలు సంబంధిత అర్జీదారులకు తెలియ చేయాలన్నారు. 22 ఏ డిలీషన్స్ ప్రక్రియలను నిర్ధేశించిన గడువు లోపు పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో నిర్ధేశించిన లక్ష్యం మేరకు సిసిఆర్సి కార్డ్సను జారీచేసేలా రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ క్లైయిమ్స్ రీవెరిఫికేషన్ ప్రక్రియను రెవెన్యూ, అటవీ, ఐటిడిఏ అధికారులు సమన్వయంతో పనిచేసి త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కోర్టు కేసులపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, పెండింగ్లో వున్న కోర్టు కేసులపై డివిజన్‌స్థాయిలో సమావేశం ఏర్పాటు చేసుకొని కోర్టు ఉత్తర్వులను అమలు చేసేలా రెవెన్యూ డివిజన్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీన, జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరరావు, ఒంగోలు, కనిగిరి ఆర్డిఓలు సుబ్బారెడ్డి, జాన్ ఇర్విన్, ఎస్డిసిలు ఝాన్సి లక్ష్మి, వరకుమార్, లోకేశ్వరరావు, డిఎఫ్ఓ శ్రీనివాసులు, డిటిడబ్ల్యూఓ జగన్నాధ రావు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఎడి కిశోర్‌బాబు, కలెక్టరేట్ భూసేకరణ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 'సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి'



కనిగిరి, మేజర్‌న్యూస్: పురపాలక సంఘం పరిధిలోని ప్రజలకు సీజనల్ వ్యాధులపై మెప్మా సిబ్బంది అవగాహన కల్పించాలని మున్సిపల్ కమీషనర్ టివి రంగారావు అన్నారు. మంగళవారం పురపాలకసంఘం కార్యాయలంలో సచివాలయ శానిటరీ సెక్రెటరీలు,మెప్మా సిబ్బంది,మేస్త్రీలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం అయినందున దోమలు వ్యాప్తి చెంది డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉం దన్నారు. పట్టణంలోని రోడ్లు, కాలువలను శుభ్రపరచి ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇండ్లలోని చెత్తను డ్రైనేజి కాలువలు, ఖాళీ ప్రదేశాలలో వేయకుండా పారిశుధ్య కార్మికులు తమ ఇండ్ల వద్దకు వచ్చినప్పుడు వారికి చెత్తను అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ శానిటరి ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు, మెప్మా సిఎంఎం రఘు పాల్గొన్నారు.

## మామిడిలో సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని వీరేపల్లి గ్రామ సచివాలయం నందు ఉద్యానవన శాఖాధికారిణి బి.జ్యోతి ఆధ్వర్యంలో మామిడి, పునాస మామిడిలో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు గురించి మంగళవారం రైతులకు అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మామిడిలో పంట కోత అనంతరం తీసుకోవలసిన చర్యల గురించి రైతులకు వివరించారు. పంట కోత పూర్తయిన తోటల్లో పాదులు తీయించడం, సరైన సూర్యరశ్మి కోసం కొమ్మ కత్తిరింపులు చేసుకోవాలని సూచించారు. మామిడిలో ఫ్రూట్ కవర్స్ ఉపయోగాలు, వాటి ఆవశ్యకత, వీటి వల్ల మార్కెట్లో ధరను కూడా పెంచు కోవచ్చని సూచించారు. రైతులు మామిడి తోపాటు ఇతర ఉద్యాన పంటలు పెంచడంలో రైతులు ఆసక్తి చూపాలని ఆమె కోరారు. ఉద్యాన శాఖలో 2024-25 ఖరీఫ్ సీజన్‌లో నూతన తోటల పెంపకం, హైబ్రిడ్ కూరగాయలు పెంపకం గురించి, రైతులకు అందుబాటులో వున్న రాయితీల గురించి ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవనశాఖ సహాయకలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## యువత చట్టాలని తెలుసుకొని గౌరవించాలి



చీరాల, మేజర్‌న్యూస్: గౌరవ ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు చీరాల మండల న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో స్థానిక ముంతావారి కూడలి నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో చీరాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.రమేష్ బాబు మాట్లాడుతూ ద్విచక్ర వాహనచోదకులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించని యెడల శిక్షార్హులవుతారని ప్రస్తుతం భారీగా జరిమానాలు ఉంటున్నాయని బైక్ రేసులు, ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ లు, మైనర్లు డ్రైవింగ్ చేయటం,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయటం, తదితర నేరాల నుంచి దూరంగా ఉండాలని తెలిపారు. యువత చట్టానికి అనుగుణంగా ప్రవర్తిస్తూ క్రమశిక్షణతో మెలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చీరాల బార్ అసోసియేషన్ మహిళా ప్రతినిధి జి.కె.ఈశ్వరి రెడ్డి, న్యాయవాదులు సి.హెచ్ రామారావు, సోషల్ వర్కర్ కం పియల్‌వి యస్.డి.మతీన్, 1టౌన్ ట్రాఫిక్ ఏ.యస్.ఐ సిహెచ్ శ్రీనివాస రావు, కానిస్టేబుల్ పి.గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులపై దాడికి నిరసనగా విధులను బహిష్కరించిన బార్ అసోసియేషన్



మార్కాపురం, మేజర్‌న్యూస్: బెజవాడ బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాదులు పుప్పాల శ్రీనివాస రావు, పిల్లి సుధాకర్, వై.పూర్ణ మహేష్‌లపై జరిగిన అమానుష దాడికి నిరసనగా మంగళవారం పట్టణ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు భూపని కాశయ్య, యద్దనపూడి అనిల్ కుమార్‌లు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలంగా వున్న నాలుగు స్తంభాల్లో ఒకటైన న్యాయ వ్యవస్థపై దాడి జరగడం అమానుషమని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దాడి న్యాయవాదులందరినీ తీవ్ర ఆందోళనకు గురిచేసిందని, ఈ సంఘటనను ప్రజాస్వామ్య వాదులందరూ ముక్త కంఠంతో ఖండించాలని వారు పిలుపునిచ్చారు. దాడులు చేయడం ద్వారా న్యాయవ్యవస్థను అదుపు చేయాలనుకోవడం మూర్ఖత్వానికి నిదర్శనమని అన్నారు. న్యాయవాదులపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు భూపని కాశయ్య, వై.అనిల్ కుమార్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉమ్మడి రవీంద్ర నాథ్, మాజీ అధ్యక్షులు కె.శ్రీనివాస చౌదరి, ఎస్‌కె యూసఫ్ అలీ, సీనియర్ న్యాయవాదులు సయ్యద్ అలీ జహీర్, శివరాత్రి ప్రసాద్, ఇమ్మడి శెట్టి నాగేశ్వర రావు, కడియం రామయ్య, బి.రంగారెడ్డి, వల్లభనేని కాశయ్య, తోట ఉషా శ్రీ, వై.వెంకటేశ్వర రెడ్డి, నారాయణ రెడ్డి, బత్తుల రామిరెడ్డితో పాటు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## కిరణ్‌బాబుకు ఘన సన్మానం



కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని పడమర కాశీపురం గ్రామానికి చెందిన రేవా ముక్తిపుడి కిరణ్ బాబుకు ఇటీవల కాలంలో దక్షిణ కొరియాకు చెందిన న్యూ ఇంటర్నేషనల్ మిషన్ అసోసియేషన్ వారు విజయవాడ సిటీ సెంటర్ సైడ్ హోటల్ నందు జరిగిన సెమినార్లో బిషప్ ఆర్డినేషన్ ఇచ్చి గౌరవంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కురిచేడు మండల యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ వారు పడమర గంగవరం క్రీస్తు సంపూర్ణ ప్రార్ధన మందిరము నందు మంగళవారం రేవాకిరణ్ బాబు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రెవ.బిషప్ ముక్తిపుడి కిరణ్ బాబు మాట్లాడుతూ నాకు లభించిన ఈ అరుదైన ఘనత నాలోని బాధ్యతను ఇంకా పెంచిందని నేను ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో దేవుని పరిచర్యలో దైవ సేవకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. నాకు లభించిన ఈ ఘనత అవార్డు రివార్డులు మనందరికీ చెందినదయని సంతోషంతో తెలుపుతున్నానని ప్రతి ఒక్క పాస్టర్ కూడా పేద గ్రామీణ దైవ పరిచర్య చేయువారుని అన్నివేళలా వారికి ప్రోత్సాహాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దైవజనులు రెవరెండ్ జెడి లాజరస్, యుపిఎఫ్ నాయకులు జె.ఇజ్రాయిల్, డి.శ్రీనివాస్, జి.నిమ్మేష్, కె.షాలెం రాజు, పి.దయాకర్, జి.హేబెల్, జి.పేతురు, బి.జేమ్స్, జి.వెంకట్రావు, ఆర్.అబ్రహాం, ఆర్.ఏసేపు, పి.ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పీర్ల పండుగ



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మత సామరస్యానికి ప్రత్యేకంగా జరిగే మొహరం (పీర్ల పండుగ) పెద్ద సరికి వేడుకలు మంగళవారం రాత్రి వెలిగండ్లలో జరిగినవి వెలిగండ్ల మండల గ్రామాల్లో పీర్ల చావిడిల్లో పీర్లు కొలువుతీరిని పేర్లను ముజావర్లు సిద్ధం చేశారు. ఇమామ్ హుస్సేన్ ఇమామ్ మేహసీన్ ఇమామే ఖాసీం వంశీకుల త్యాగనిరతికి ప్రత్యేక సుందరంగా వేరే గ్రామాల్లో చావిడులలో ప్రతిష్టించిన పేర్లకు మంగళ రాత్రి ప్రత్యేక పూజలు జరిగాయి. కుల మత వర్గాలకతీతంగా భక్తులు పాల్గొని మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆయా పీర్ల చావిడి వద్ద సాంస్కృతి కార్యక్రమం జరిగినది మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత (తెల్లవారితే బుధవారం) పీర్లు అగ్నిగుండ ప్రవేశం ఉంటుంది. ముజావర్లు మొక్కుబడులు ఉన్నవారు ఎంతో నియమాఇష్టాలతో పీర్లను బట్టి అగ్నిగుండ ప్రవేశం చేస్తారు ఈ ఘట్టాన్ని వీక్షించేందుకు ప్రజలు అధిక సంఖ్యలో అక్బర్ ఆలీ బ్రహ్మోత్సవం అత్యంత జరుగుతుంది. మండలంలోని కంకణంపాడు, చోడవరం, జంగా నరసపల్లి తదితర గ్రామాల్లో పీర్ల పండుగ చేస్తున్నారు, బుధవారం 17న తెల్లవారు జామున అన్ని మతాలలో రావిళ్ళకు చెందిన పీర్లసలాములు కార్యక్రమం పట్టణంలోని వీధుల్లో అత్యంత వైభవంగా ఊరేగింపు నిర్వహిస్తారు.

# సుస్థిరమైన వ్యవసాయంపై అవగాహన సదస్సు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని వై.చెర్లోపల్లి పంచాయతీ, నందిగూడెం నందు సెంటర్ ఫర్ వరల్డ్ సాలిడారిటీ సంస్థ ఆధ్వర్యంలో సుస్థిర వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ శాఖ అధికారి జవహార్ లాల్ నాయక్, సిడబ్ల్యుయస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి.వైశాలి, కమ్యూనిటి ఆఫీసర్ బాలరాజు, గిరిజన రైతులకు చిరుధాన్యాలు, పెరటి తోటలు, ఆహార పంటల ప్రాధాన్యత వివరించి, రాగి, జొన్న, సజ్జ, కంది వంటి పంటలు పండిచాలనీ పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం చేయుటకు గిరిజనుల అభివృద్ధికి సిడబ్ల్యుయస్ సహకారం ఇస్తుంది. పంటలకు జీవామృతం, ఘనజీవామృతం, కషాయాలు వంటివి పిచికారీ చేయాలని ఇందుకు సిడబ్ల్యుయస్ పూర్తి సహకారం అందిస్తుందని వివరించి గిరిజన రైతులకు సిడబ్ల్యుయస్ సంస్థ ఆధ్వర్యంలో కంది, సజ్జ, 18 రకాల ఆకుకూరలు కూరగాయల విత్తనాల కిట్స్, చలకపార, గమేళ పంపిణీ చేయుట జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి) జవహర్ లాల్ నాయక్, సిడబ్ల్యుయస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి.వైశాలి, కోఆర్డినేటర్ కె.బాలరాజు నందిగూడెం, చిలకచెర్ల గూడెం గిరిజన రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## నల్లమల క్షేత్రంలోని పాలెంకేశ్వరుని దర్శించుకునేందుకు కాలినడకన భక్తులు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: భారతదేశంలోని హిందువుల కు తొలి పండుగ అయిన తొలి ఏకాదశి పండుగ సందర్భం గా పశ్చిమ ప్రాంతంలో కృష్ణ నది ఒడ్డున స్వయంభూగా వెలసిన శ్రీ పాలంకేశ్వర స్వామిని దర్శించుకునేందుకు భక్తు లు త్రిపురాంతకం మండలంలోని 24 గ్రామపంచా యతీల నుండి భక్తి ప్రభత్తులతో అధిక సంఖ్యలో మినీ ఫోర్ వీల్ వాహనాల్లో మోటార్ సైకిల్ పై ట్రాక్టర్ల పై పాలకేశ్వరుని సన్నిధిలో ఒకరోజు ముందుగా చేరి శివనామ స్మరణతో జాగ రణ చేసి అక్కడే నిద్ర చేస్తారు. ఈ నేపథ్యంలో సుదూర ప్రాంతాల నుండి కూడా త్రిపురాంతకం మీదుగా ఎర్రగొం డపాలెం చేరుకొని అక్కడి నుండి గంజివారిపల్లి అటవీ ప్రాం తంలో కొంత దూరం కొందరు కాలినడకతో బయలుదేరి వెళ్లారు. పాలంకేశ్వరుని దర్శించుకుని ఏ భక్తుడైన లింగరూపంలో ఉన్న శివయ్యకు భక్తుడు తన మనసులో మాట చెప్పుకొని ప్రార్థిస్తే తప్పకుండా నెరవేరుతుందని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఆ నమ్మకంతోనే అనుకున్న పను లు నెరవేరిన భక్తులు కోరుకున్న కోరికలు తీరాలని వెళ్లే భక్తు లు అధిక సంఖ్యలో వెళ్లి కృష్ణా నది ఒడ్డున శివనామ స్మరణ చేసి కోరిన కోర్కెలు తీర్చే విధంగా భక్తి పూర్వకంగా శివయ్య ను వేడుకుంటారు. ఈ క్రమంలోనే మంగళవారం నుండే పాలకేశ్వరునిదగ్గరికి వెళ్లి ఆ రాత్రంతా శివనామస్మరణతో జాగరణ చేసి దర్శించుకుని మా మరుసటి రోజున నల్లమల అటవీ ప్రాంతం నుండి కాలిబాటన కొందరు, మరికొందరు మోటార్ సైకిల్ పైన నడిచి వెళ్లి ఇష్టకామేశ్వరి అమ్మవారిని దర్శించుకుని అక్కడి నుండి శ్రీశైలం వెళ్లి శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివార్లను దర్శించుకుని తిరిగి ఇంటికి చేరుకుంటారు.

## ముగిసిన వారాహి దీక్షలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలోని అతిపురాతన చరిత్రకలిగిన శ్రీ కామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం నందు పలువురు భక్తులు వారాహి దీక్షల పూజలు చేసి ముగించారు. గత పదకొండు రోజులుగా దీక్షలుబూని సోమవారం రాత్రి ప్రత్యేక పూజలుచేసి దీక్షలను ముగించారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు శ్రీకృష్ణశర్మ ఆధ్వర్యంలో వారాహి అమ్మవారికి పంచామృత కుంకుమ అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం అలంకరణ చేసి పూజలు చేశారు. అనంతరం గణపతి పూజ, వివిధరకాల హోమపూజలు నిర్వహించి పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించి వారాహి దీక్షలు ముగించారు. ఆషాడమాసం సందర్భంగా వారాహి అమ్మవారికి పదకొండు రోజుల పాటు దీక్షలు పూజలు చేసినట్లు అమ్మవారి దీక్షాపూజల సమయంలో వింతమహిమలు జరిగినట్లు అదేవిధంగా హోమ పూజల సందర్భంగా వారాహి అమ్మవారు వివిధ అవతారాలలో కన్పించినట్లు అత్యంత నియమ నిబంధనల తో పూజలు నిర్వహించి విజయవంతంగా వారాహి అమ్మవారి దీక్షాపూజలు ముగించినట్లు దేవస్థానం అర్చకులు శ్రీకృష్ణశర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో దీక్షాపరులు, భక్తులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్‌ఎస్‌లో స్కిల్ డెవలప్మెంట్‌పై సెమినార్

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థుల్లో స్కిల్ డెవలప్మెంట్ ఎలా పెంపొందించుకోవాలి అనే అంశంపై ప్రథమ్ సంస్థ సభ్యులు పి.వెంకటేష్ పాల్గొని మాట్లాడా రు. మంగళవారం వరల్డ్ యూత్ స్కిల్ డే సందర్భంగా నిర్వహించిన ఈ కార్య క్రమంలో విద్యార్థులు చిన్నప్పటినుండే చేసే పనిలో పూర్తి అవగాహన కలిగి సులభతరంగా చేసే విధంగా స్కిల్ అలవరచుకోవాలని అన్నారు. మన ఇంటిలో అవసరమయ్యే ఎలక్ట్రికల్ కార్పెంటరీ తదితర చిన్న చిన్న పనులపై అవగాహన ప్రతి విద్యార్థికి చదువుకునే దశనుంచే తెలిసి ఉండాలి అన్నారు. అనంతరం పివి రామారావు మాట్లాడుతూ స్కిల్స్ రెండు రకాలని ఒకటి సాఫ్ట్ స్కిల్ అయితే రెండోది హార్డ్ స్కిన్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జయమ్మ, ఝాన్సీ లక్ష్మి, కోటేశ్వరమ్మ, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.